వీలేకరులు కావలెను
తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వేలుబడుతున్న
ప్రజా స్వేచ్ఛ
PRAJA SWECHA
రాజకీయ, సామాజిక, సంస్కృతిక, మాసపత్రిక
తెలుగు మాసపత్రిక నందు పనిచేయుటకు
జర్నలిజంపై ఆసక్తి కలిగిన ప్రతి మండలం నుండి విలేఖరులు కావలెను
ఆసక్తి గలవారు సంప్రదించండి
+91 9381910611 , 7989289492



www.prajaswecha.com

# ప్రజా స్వేచ్ఛ
PRAJA SWECHA
రాజకీయ, సామాజిక, సంస్కృతిక, మాసపత్రిక





హైదరాబాద్ | సంచిక : 1 | సంపుటి : 8 | ఎడిటర్ : తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి | జూన్ 2024 | వెల : రూ 10/-





## ఐటిఐలలో ఇక ఆధునిక శిక్షణ

- ఐటిఐలను ఐటిసిలుగా మార్పు
- టాటా టెక్నాలజీస్ లిమిటెడ్‌తో పదేళ్లకు ఒప్పందం
- విద్యార్థుల్లో ఆధునిక నైపుణ్యాలను కల్పించే లక్ష్యం
- సిఎం రేవంత్ రెడ్డి స్పష్టీకరణ
- మల్లేపల్లి ఐటిఐ అధునీకరణ కేంద్రానికి శంకుస్థాపన





ప్రజా స్వేచ్ఛ- హైదరాబాద్,

ప్రస్తుతం ఐటీఐల్లో విద్యార్థులకు నేర్పించే నైపుణ్యాలు ఉపయోగం లేకుండా పోయాయని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభిప్రాయ పడ్డారు. 50 ఏళ్ల నాటి నైపుణ్యాలను ఐటీఐల్లో నేర్పిస్తున్నారని, అప్ గ్రేడ్ కావాల్సిన అవసరం ఉందన్నారు. ఐటీఐలను ఐటీసీలుగా మారుస్తున్నామని ప్రకటించారు. ఇందుకోసం టాటా సంస్థ సహకారం తీసుకుంటున్నామని వెల్లడించారు. విద్యార్థులు, నిరుద్యోగులను నా కుటుంబ సభ్యులుగా భావిస్తున్నానని వివరించారు. తన ఆలోచనల నుంచి వచ్చిందే ఏటీసీ సెంటర్స్ అని పేర్కొన్నారు. మేం పాలకులు, మీరు బానిసలు అనే ఆలోచన లేదు. మేం సేవకులం అని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం

-మిగతా 2 లో



### కెసిఆర్‌పై,బిఆర్ఎస్‌పై
## బురదజల్లే యత్నం

- విచారణల పేరుతో పాలన పక్కదారి
- కెసిఆర్‌ను అరెస్ట్ చేయించే తొందరలో బిజెపి
- ప్రభుత్వ తీరుపై మండిపడ్డ జగదీశ్ రెడ్డి

ప్రజా స్వేచ్ఛ-హైదరాబాద్

గత ప్రభుత్వంపై నిందలు వేయడానికి, మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌పై బురద జల్లాలన్న స్వార్థ రాజకీయంతో విచారణ కమిషన్లను కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేసిందని మాజీ మంత్రి , ఎమ్మెల్యే జి .జగదీష్ రెడ్డి అన్నారు. పాలన పక్కన పెట్టి విచారణ పేరుతో కాలయాపన చేస్తున్నారని మండిపడ్డారు. మంగళవారం తెలంగాణ భవన్‌లో జగదీష్ రెడ్డి మీడియా సమావేశంలో మాట్లాడుతూ... నాలుగు అంశాల్లో ఎక్కడా చిన్న తప్పు లేదని, ఒక్క రూపాయి కూడా నష్టం జరగలేదని

-మిగతా 2 లో

## మీ ఆశలను వమ్ము చేయకుండా పనిచేస్తా



- హ్యాట్రిక్ విజయంతో మరోమారు ప్రధానిని చేశారు
- గంగామాత దత్తతతీసుకోవడంతో మీలో ఒకడినయ్యా
- వారణాసిలో పర్యటించిన ప్రధాని మోడీ
- పిఎం కిసాన్ సమ్మాన్ నిధులు విడుదల
- 20వేల కోట్లు విడుద లచేసిన ప్రధాని మోడీ

ప్రజా స్వేచ్ఛ--వారణాసి,

గంగా మాత తనను దత్తత తీసుకుందని, అందుకే తాను వారణాసివాసుల్లో ఒకరినయ్యానని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అన్నారు. కాశీ ప్రజలు తనను ఎంపీగా ఎన్నుకోవడమే కాకుండా వరుసగా మూడోసారి ప్రధానిని చేశారని అన్నారు. ప్రజలు ఎన్నుకున్న ప్రభుత్వం వరుసగా మూడోసారి అధికారంలోకి రావడం ప్రజాస్వామ్య దేశాల్లో మాత్రమే సాధ్యమన్నారు. 60 ఏళ్ల క్రితం ఇది జరిగిందని, అప్పటి నుంచి ఏ ప్రభుత్వం కూడా ఇప్పుడు సాధించిన హ్యాట్రిక్ సాధించలేదని చెప్పారు. ఎప్పటిలాగే ప్రజల కలలు, ఆంక్షాలను

-మిగతా 2 లో



## శంషాబాద్ విమానాశ్రయానికి బాంబు బెదిరింపు

-తనిఖీలు చేపట్టిన భద్రతా సిబ్బంది

హైదరాబాద్,

శంషాబాద్ విమానాశ్రయానికి బాంబు బెదిరింపులు వచ్చాయి. గుర్తుతెలియని అగంతకుడు ఎయిర్ పోర్ట్ మెయిల్‌కు బాంబు ఉందని లేఖ పంపాడు. అప్రమత్తమైన సీఐఎస్ఎఫ్ సిబ్బంది క్షుణ్ణంగా

-మిగతా 2 లో



## కించిత్ తప్పు జరిగినా చర్యలు తీసుకోవాలి

- విద్యార్థుల ఆందోళనలపై స్పందించాలి
- తప్పు జరిగితే చర్యలకు వెనకాడరాదు
- జాతీయ పరీక్ష మండలిపై సుప్రీం ఆగ్రహం

న్యూఢిల్లీ,

వైద్యవిద్యా కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించిన నీట్ పరీక్షలో పేపర్ లీకేజీ, అవకతవకలు జరిగాయంటూ వస్తోన్న వార్తలతో దేశవ్యాప్తంగా

-మిగతా 2 లో



## తప్ప చేసిన పోలీసులకు శిక్ష తప్పదు

బిజెపి కార్యకర్తలకు రఘునందన్ పరామర్శ

మెదక్,

బీఆర్ఎస్ నేతల మాటలు విని ఫోన్ ట్యాపింగ్‌లో పట్టుబడ్డ కొందరు పోలీసులు జైల్లో ఉన్నారని .. తప్పుడు పనులు చేసిన పోలీసులను కూడా అక్కడికే పంపుతామని బీజేపీ మెదక్ ఎంఎ

-మిగతా 2 లో

## కొత్త సారథి వేటలో బిజెపి

- తెరపైకి పులువురు నేతల పేర్లు
- అసెంబ్లీ, పార్లమెంట్ గెలుపుతో సమర్థనేత కోసం చూపు



ప్రజా స్వేచ్ఛ-హైదరాబాద్

తెలంగాణలో అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో మంచి ఫలితాలు సాధించడంతో బిజెపిలో ఉత్సాహం కనిపిస్తోంది. ఈ క్రమంలో తెలంగాణలో మరింతగా విస్తరించాలని చూస్తోంది. పార్టీని బలంగా ప్రజల్లోకి తీసుకుని వెళ్లేందుకు నాయకులను అన్వేషిస్తోంది. పార్టీ అధ్యక్షుడు కిషన్ రెడ్డి కేంద్రమంత్రిగా మరోమారు ప్రమాణం చేయడంతో ఆయన స్థానంలో మరొకరిని నియమించేం దుకు కసరత్తు చేస్తున్నారు. ఇందులో భాగంగా త్వరలోనే అధ్యక్ష పదవికి అభ్యర్థి ఎంపిక జరుగనుందని ప్రచారం సాగుతోంది. బిజెపి ప్రతి ఎన్నికల్లో ఓట్ల శాతంతో పాటు సీట్లను పెంచుకుంటూ రాష్ట్రంలో క్రమంగా బలపడుతోంది. రాష్ట్రంలో ప్రస్తుత అధ్యక్షుడిగా ఉన్న కిషన్‌రెడ్డి, కేంద్ర కేబినెట్‌లోకి వెళ్లారు.

-మిగతా 2 లో



## నీట్ ఆందోళనలపై ప్రధాని మౌనం

మండిపడ్డ కాంగ్రెస్ ఎంపి రాహుల్

ప్రజా స్వేచ్ఛ-న్యూఢిల్లీ,

దేశవ్యాప్తంగా నీట్ పరీక్షపై విద్యార్థులు, విపక్షాలు ధర్నాలు చేస్తున్నా ప్రధాని ఎందుకు స్పందించట్లేదని కాంగ్రెస్ ఎంపి రాహుల్ ప్రశ్నించారు. నీట్ పరీక్ష విషయంలో మౌనం వహిస్తున్న ప్రధానికి వ్యతిరేకంగా కాంగ్రెస్ తమ గళాన్ని వినిపిస్తుందన్నారు. ఈ మేరకు కాంగ్రెస్ అగ్రనేత

-మిగతా 2 లో

# ఐటిఐలలో ఇక ఆధునిక శిక్షణ

(మొదటి తరువాయి)
చేశారు. 40 లక్షల మంది యువతీ యువకులు ఉపాధి లేక రిక్రూట్‌మెంట్ బోర్డుల చుట్టూ తిరుగుతున్నారు. సర్టిఫికెట్ ఉంటే సరిపోదు సాంకేతిక నైపుణ్యం ఉండాలి. సాంకేతిక నైపుణ్యం ఉంటే ఉపాధి లభిస్తుందని విశ్వసిస్తానని అన్నారు. సర్టిఫికెట్స్ జీవన ప్రమాణాలు పెంచవు. గల్ఫ్ దేశాలకు వలసలు వెళ్లకుండా ప్రభుత్వం ఉపాధి గ్యారంటీ ఇస్తుంది. టాటా సంస్థ సహకారంతో సాంకేతిక నైపుణ్యాల కోసం రూ.2,324 కోట్లతో 65 ఐటీఐలు ఐటీసీలుగా మారుస్తున్నాం. విద్యార్థుల శిక్షణ కోసం ముందుకు వచ్చిన టాటా యాజమాన్యానికి ధన్యవాదాలు తెలిపారు. ఐటీ రంగంలో ప్రపంచంలో తెలుగు వారు పోటీ పడుతున్నారు. మధ్య తరగతి, దిగువ మధ్యతరగతి కుటుంబాల నుంచి వచ్చే విద్యార్థులకు శిక్షణ ఇప్పించి ఉపాధి కల్పించడమే మా బాధ్యతని అన్నారు. రాష్ట్రంలో గల 65 ఐటీఐలను అధునాతనంగా తీర్చిదిద్దుతాం. నైపుణ్యాలను నేర్పించి నిరుద్యోగులకు భరోసా కల్పిస్తాం. విద్యార్థిని విద్యార్థులు ఐటీఐల్లో చేరాలి. ఈ శాఖ తన వద్ద ఉంటుంది. నేనే స్వయంగా పర్యవేక్షిస్తా. ప్రతి నెలా సమీక్ష నిర్వహిస్తా అని' సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. మల్లేపల్లి ఐటీఐ ప్రాంగణంలో ఐటీఐ స్కిల్ డెవలప్‌మెంట్ అప్ గ్రేడేషన్ ప్రాజెక్టుకు సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీధర్ బాబు కలిసి భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో టాటా టెక్నాలజీ ప్రతినిధులు పాల్గొన్నారు. ఆధునిక పరిశ్రమల అవసరాలకు తగినట్లుగా యువతను తీర్చిదిద్దేందుకుగానూ ఐటీఐలను ఆధునిక సాంకేతిక కేంద్రాలుగా (ఏటీసీ) మార్చాలని రేవంత్ రెడ్డి నేతృత్వంలోని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించిన సంగతి తెలిసిందే. ఇందుకోసం ఐటీఐలను ఏటీసీలుగా తీర్చిదిద్దాలని నిర్ణయించారు. ఈ నేపథ్యంలో తెలంగాణలోని 65 ఐటీఐలను ఏటీసీలుగా అప్ గ్రేడ్ చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం టాటా టెక్నాలజీస్ లిమిటెడ్‌తో పదేళ్లకుగానూ అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. ఈ ప్రాజెక్టులో భాగంగా 65 ఐటీఐలను ఏటీసీలుగా అప్‌గ్రేడ్ చేస్తారు. ఆధునిక పరిశ్రమలకు అవసరాలకు అనుగుణంగా ఏటీసీల్లో యువతకు శిక్షణ ఇస్తారు. ఇందుకోసం ఏటీసీల్లో అధునాతన సామగ్రి, సాంకేతికత ఏర్పాటు చేస్తారు. శిక్షణ ఇచ్చేందుకు 130 మంది నిపుణులను టీటీఎల్ నియమిస్తుంది. ఏటీసీల్లో ఏటా 15,860 మందికి ఆరు రకాల దీర్ఘ కాల (లాంగ్ టర్మ్) కోర్సుల్లో, 31,200 మందికి 23 రకాల స్వల్ప కాలిక కోర్సుల్లో శిక్షణ అందిస్తారు.

# మీ ఆశలను వమ్ము చేయకుండా పనిచేస్తా

(మొదటి తరువాయి)
పండిచేందుకు తాను రేయింబవళ్లు పనిచేస్తానని చెప్పారు. ఇటీవల జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో వరుసగా మూడోసారి వారణాసి ఎంపీగా మోదీ గెలిచిన తర్వాత తన నియోజకవర్గంలో మంగళవారంనాడు తొలిసారి పర్యటించారు. పీఎం-కిసాన్ పథకం కింద 17వ విడతగా రూ.20,000 కోట్లు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రధానమంత్రి మాట్లాడుతూ, వికసత్ భారత్‌కు రైతులు, యువత, మహిళా శక్తి, పేదలు నాలుగు కీలక స్తంభాలని, తాను ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన వెంటనే రైతులు, పేదలకు సంబంధించిన అంశంపైనే తొలి నిర్ణయం తీసుకున్నానని చెప్పారు. ఇటీవల ముగిసిన లోక్‌సభ ఎన్నికలను ప్రధాని ప్రశంసిస్తూ, 60 ఏళ్లలో ఒక ప్రభుత్వం వరుసగా మూడోసారి అధికారంలో రావడం ఇదే మొదటిసారని చెప్పారు. ఎన్నికల్లో 31 కోట్ల మంది మహిళా ఓటర్లు పాల్గొన్నారు, ప్రపంచం లోనే అత్యధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్న రికార్డు ఇదని చెప్పారు. ఈ సంఖ్య దాదాపు అమెరికా జనాభాతో సమానమని అన్నారు. భారత ప్రజాస్వామ్యం పటిష్టత యావత్ ప్రపంచాన్ని ఆకర్షిస్తోందని తెలిపారు. ప్రజాస్వామ్య పండుగను విజయవంతం చేసిన వారణాసి ప్రజలకు పేరుపేరునా ధన్యవాదాలు చెప్పారు. ఈ ఎన్నికల్లో ప్రజలు అసాధరణ తీర్పునిచ్చారని కొనియాడారు. ప్రపంచంలోనే భారతదేశం మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా నిలబడేందుకు వ్యవసాయ వ్యవస్థ పాత్ర చాలా కీలకమని మోదీ అన్నారు. సదుద్దేశం, పట్టుదల, రైతుల సంక్షేమానికి పాటుపడటం ద్వారా ఇది సుసాధ్యమని చెప్పారు. గ్లోబల్ మార్కెట్‌ను కూడా దృష్టిలో ఉంచుకోవాలని, వ్యవసాయ ఎగుమతుల్లో ఎదురులేని స్థాయికి చేరుకోవాలని అన్నారు. ప్యాకేజీ ఫుడ్ గ్లోబల్ మార్కెట్‌లో ఇండియాను తిరుగులేని స్థాయికి తీసుకువెళ్లాలని, ప్రపంచంలో ప్రతి డైనింగ్ టేబుల్ వద్దకు మన భారతీయ ఫుడ్ ప్రొడక్ట్‌ను తీసుకువెళ్లాలన్నదే తన కల అని చెప్పారు. రైతులకు వ్యవసాయంలో పెట్టుబడి సాయం అందించే ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన 'పీఎం-కిసాన్ సమ్మాన్‌నిధి' 17వ విడత నిధులను ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ వారణాసిలో మంగళవారం నిర్వహించిన 'పీఎం కిసాన్ సమ్మాన్ సమ్మేళన్' కార్యక్రమంలో విడుదల చేశారు. దీంతో దాదాపు 9.26 కోట్ల మంది రైతుల ఖాతాల్లో రూ.2వేలు చొప్పున రూ.20 వేల కోట్లు జమ కానున్నాయి. లోక్‌సభ ఎన్నికల్లో విజయం, ప్రధానిగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం వారణాసిలో మోదీ పర్యటించడం ఇదే తొలిసారి. నరేంద్ర మోదీ ఈనెల 9వ తేదీన వరుసగా మూడోసారి ప్రధానిగా ప్రమాణస్వీకారం చేసిన విషయం తెలిసిందే. ఆ మరుసటి రోజు పీఎంవో

కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించిన ఆయన.. 'పీఎం కిసాన్' 17వ వాయిదా చెల్లింపు దస్త్రంపైనే తొలి సంతకం చేశారు. కేంద్ర ప్రభుత్వం 2018 నుంచి ఈ పథకం అమలు చేస్తోంది. దీనికింద అర్హులైన రైతులకు ఏటా మూడు విడతల్లో రూ.2వేలు చొప్పున మొత్తం రూ.6 వేలు పెట్టుబడి సాయంగా ఇస్తోంది.

# కెసిఆర్‌పై, బిఆర్ఎస్‌పై బురదజల్లే యత్నం

(మొదటి తరువాయి)
అర్థమైందని చెప్పారు. నిబంధనలకు విరుద్ధంగా కమిషన్‌తో మీడియా సమావేశం పెట్టించి గతంలో కాంగ్రెస్, బీజేపీ నేతలు మాట్లాడిన మాటలు చెప్పించారని అన్నారు. కేంద్రమంత్రి బండి సంజయ్ తెలివి తక్కువతనం, మూర్ఖత్వంతో మాట్లాడుతున్నారని మండిపడ్డారు. కేసీఆర్‌ను అరెస్ట్ చేయాలని బీజేపీకు తొందరగా ఉన్నట్లుందని ధ్వజమెత్తారు. కాంగ్రెస్, బీజేపీ వేరు కాదని... సీఎం రేవంత్ రెడ్డి, బండి సంజయ్ కలిసి పని చేస్తున్నారని ఐదేళ్లుగా చెబుతున్నామని జగదీష్ రెడ్డి పేర్కొన్నారు.ప్రజల్లో తప్పుడు సంకేతాలు పంపే ప్రయత్నం చేశారు. కేసీఆర్ తన లేఖలో అన్ని అంశాలను స్పష్టంగా వివరించారు, ప్రజలకు అన్ని విషయాలు స్పష్టంగా అర్థమయ్యాయి. కమిషన్‌కు ఎలాంటి ముందస్తు అభిప్రాయాలు ఉండరాదు. దురదృష్టవశాత్తూ కమిషన్ తన ఉద్దేశాన్ని ముందే బయట పెట్టింది. వాస్తవానికి జస్టిస్ నరసింహారెడ్డి విచారణకు అంగీకరించి ఉండాల్సింది కాదు. కేసీఆర్ విషయంలో ఏమీ తేల్చలేమని చెప్పి... రాష్ట్ర ప్రభుత్వం మీడియాకు లీకులు ఇచ్చింది. ఛత్తీస్‌ఘడ్ ఒప్పందంతో రూ. 6000 కోట్ల నష్టం కాదు.. అంతకు మించి లాభం జరిగింది. లీకులను సమర్థించేలా కొందరితో ఈ రోజు మాట్లాడించారు. 17 వేల మిలియన్ యూనిట్లు తీసుకొని ఛత్తీస్‌ఘడ్‌కు రూ.7000 కోట్లు చెల్లిస్తే రూ.6000 కోట్ల దుర్వినియోగం ఎలా అవుతుంది?. ఛత్తీస్‌ఘడ్‌కు సరిపడా విద్యుత్ ఇవ్వకపోవడంతో ఎక్కువ ధరకు కొన్నారు. నష్టం జరిగిందని ఇప్పుడు అంటున్నారు. మరి ఛత్తీస్‌గడ్ ఒప్పందం లేకపోతే 17 వేల మిలియన్ యూనిట్లకు 17 వేల కోట్లు కట్టాల్సి వచ్చేదని జగదీష్ రెడ్డి తెలిపారు. ఉత్తర భారతం నుంచి కరెంట్ తీసుకోకుండా కేసీఆర్ ఫెయిల్ అయితే మళ్లీ సమైక్య రాష్ట్రంలో కలపాలన్నది వీరు కుట్ర. కేసీఆర్ ఆనవాళ్లు లేకుండా చేయాలంటే... తెలంగాణ లేకుండా చేయాలి. తెలంగాణ ముఖ్యమంత్రి, మంత్రులు, పదవుల్లో ప్రతి అక్షరంలో కేసీఆర్ పేరు ఉంది. కేసీఆర్‌కు మసి పూయాలన్న చిల్లర ప్రయత్నం చేస్తున్నారు. దమ్ముంటే సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు ఎందుకు మీడియా సమావేశం పెట్టి చెప్పలేదు?. దొంగలుగా చీకట్లో ముసుగులు వేసుకొని ఎందుకు వ్యవహరిస్తున్నారు. రూ. 6000 కోట్ల నష్టం అన్న కథనాల్లో ప్రతి అక్షరం అబద్ధమే. అవినీతి జరిగితే రమణ్‌సింగ్, కాంగ్రెస్ సీఎంలకు ఇచ్చారా? నల్గొండ జిల్లాలో విద్యుత్ కేంద్రం ఎందుకు పెట్టారని ఎవరైనా ప్రశ్నిస్తే ఖబర్దార్. నల్గొండ జిల్లా తెలంగాణలో లేదా కోదండరాంకి నల్గొండ కనిపించడం లేదా నల్గొండ జిల్లా దద్దమ్మ నేతలు నాటి లాగే ఇప్పుడు కూడా నోరెత్తకుండా వ్యవహరిస్తున్నారు, ప్రజలు అన్నీ గమనిస్తున్నారు' అని జగదీష్ రెడ్డి మండిపడ్డారు. నాడు ఛత్తీస్‌గడ్ నుంచి రూ.3.90కి యూనిట్ విద్యుత్ కొనకముందు జజ్జర్ నుంచి రూ. 17 రూపాయలకు యూనిట్ విద్యుత్ కొనుగోలు చేసే వాళ్లం. టీజేఎస్ అధ్యక్షుడు, ప్రొఫెసర్ కోదండరాం సూటిగా సమాధానం చెప్పాలి, డొంక తిరుగుడుగా మాట్లాడొద్దు. దొంగలతో చేతులు కలిపి ఉన్న ఈర్ష్యను చాటుకుంటున్నారు.

# కొత్త సారథి వేటలో బిజెపి

(మొదటి తరువాయి)
దీంతో రాష్ట్ర పార్టీకి కొత్త అధ్యక్షుడిని ఎంపిక చేయాల్సి ఉంది. తెలంగాణ బీజేపీ శ్రేణులను నడిపించబోయే కొత్త సారథి ఎవరు? రేసులో ఉన్న నేతల్లో ఎవరికి ఎక్కువ అవకాశాలు ఉన్నాయి? 2028లో తెలంగాణలో అధికారంలోకి రావాలనుకుంటున్న బీజేపీ.. దానిని సాధించే సత్తా ఉన్న సారథి కోసం వెదుకుతోంది. తెలంగాణలో కమల రథాన్ని ముందుకు దూకించి, అధికార పీఠం దిశగా దూసుకుపోయే సమర్థుల కోసం వేట ప్రారంభించింది. అలాగే బీజేపీ స్టేట్ చీఫ్ పోస్ట్ కోసం నేతల మధ్య పోటీ పెరిగింది. ఈ రేసులో పలువురు నేతలు పోటీ పడుతున్నారు. ప్రస్తుతానికి దక్షిణాదిలో బీజేపీ వేగంగా విస్తరిస్తున్న రాష్ట్రం.. తెలంగాణ. అందుకే ఈ రాష్ట్రంపై కమలం పార్టీ స్పెషల్ ఫోకస్ పెట్టింది. ఇప్పటివరకూ తెలంగాణ బీజేపీ అధ్యక్షుడిగా ఉన్న కిషన్‌రెడ్డి.. కేంద్ర మంత్రివర్గంలోకి వెళ్లిపోవడంతో.. కొత్త అధ్యక్షుడి నియామకంతో పాటు బూత్ స్థాయిలో సంస్థాగత మార్పులకు బీజేపీ సిద్ధమవుతోంది. ఈ నేపథ్యంలో అధ్యక్షుడి రేసులో అధిష్ఠానం ముందు కొన్ని పేర్లు బలంగా వినిపిస్తున్నాయి. ఈటల రాజేందర్, డీకే అరుణ రఘునందన్ రావు, ధర్మపురి అర్వింద్, రామచందర్ రావులు సహా పలువురు నేతలు రేసులో ఉన్నారు. వీళ్లలో ఎవరికి పగ్గాలు అప్పగిస్తే బాగుంటుందా అనే ఆలోచనలో కమలం పార్టీ ఉంది . మల్కాజిగిరి ఎంపీగా గెలిచిన ఈటల రాజేందర్‌కు తెలంగాణ బీజేపీ పగ్గాలు దక్కడం ఖాయమని జోరుగా ప్రచారం సాగింది. 2023లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో గజ్వేల్, హుజూరాబాద్‌లో పోటీ చేసి పరాజయం పాలైన ఈటలకు మల్కాజిగిరి ఎంపీ అభ్యర్థిగా పార్టీ మరో అవకాశం ఇచ్చింది. ఎంపీగా గెలిచి ఢిల్లీ వెళ్లిన ఈటల.. కేంద్ర మంత్రి పదవి సైతం ఆశించారు. కానీ అది దక్కలేదు. అయితే ఈటలకు రాష్ట్ర పార్టీ బాధ్యతలు అప్పగించబోతున్నారని కొందరు చెప్పుకుంటోంది. ఈటలకు పార్టీ పగ్గాలు అప్పగిస్తే.. లోకల్ బాడీ ఎన్నికలు, జీహెచ్ఎంసీ ఎన్నికల్లో సత్తా చాటొచ్చని బీజేపీ అధిష్ఠానం భావిస్తోందని కూడా ప్రచారం చేస్తున్నారు. ఇప్పటికే ఆ దిశగా పార్టీ అధిష్ఠానం సంకేతాలు ఇచ్చినట్లు ఈటల వర్గీయులు చెబుతున్నారు.ఇక కేంద్ర మంత్రివర్గంలో స్థానం ఆశించిన పాలమూరు ఎంపీ డీకే అరుణకు రాష్ట్ర బాధ్యతలు అప్పగిస్తే ఎలా ఉంటుందనే దానిపై అధిష్ఠానం సమాలోచనలు చేస్తున్నట్లు బీజేపీ వర్గాలు చెబుతున్నాయి. రాజకీయాల్లో సుదీర్ఘ అనుభవం ఉన్న డీకే అరుణ.. ప్రస్తుతం బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలిగా కొనసాగుతున్నారు. ॰

## శంషాబాద్ విమానాశ్రయానికి బాంబు బెదిరింపు

(మొదటి తరువాయి)

తనిఖీలు చేపట్టారు. దీంతో ప్రయాణికులు భయభ్రాంతులకు గురయ్యారు. ఎయిర్ పోర్ట్ అధికారి ఒకరు మాట్లాడుతూ.. 'శంషాబాద్ విమానాశ్రయానికి బాంబు బెదిరింపు వచ్చింది. ఇంటెలిజెన్స్ అధికారులకు ఓ అగంతకుడు బాంబు పెట్టామంటూ మెయిల్ చేశాడు. అది చూసిన అధికారులు భద్రతా సిబ్బందిని అప్రమత్తం చేశారు. క్షుణ్ణంగా తనిఖీలు చేసిన సిబ్బంది అది ఆగతాయి పనిగా తేల్చారు. నిందితుడి కోసం గాలింపు చర్యలు చేపట్టాం' అని తెలిపారు. ఒక్కసారిగా సిబ్బంది తనిఖీలు చేయడంతో ప్రయాణికులు హడలిపోయారు.

## కించిత్ తప్పు జరిగినా చర్యలు తీసుకోవాలి

(మొదటి తరువాయి)

ఆందోళన వ్యక్తమవుతున్నాయి. ఈక్రమంలో వీటిని నిర్వహిస్తోన్న జాతీయ పరీక్ష మండలిపై భారత సర్వోన్నత న్యాయస్థానం తీవ్రంగా మండిపడింది. ఎక్కడైనా 0.001 శాతం నిర్లక్ష్యం ఉన్నా.. దాన్ని సకాలంలో పరిష్కరించాలని స్పష్టం చేసింది. పరీక్ష నిర్వహిస్తున్న సంస్థగా.. న్యాయంగా వ్యవహరించాలి. ఏదైనా తప్పిదం జరిగితే.. తప్పు జరిగిందని అంగీకరించాలి. ఈ చర్యలు తీసుకోనున్నాం అని వివరించాలి. కనీసం అదైనా మీ పనితీరుపై విశ్వాసం కలిగిస్తుందని ఎన్టీఏకు సుప్రీం ధర్మాసనం పేర్కొంది. దేశంలోనే అత్యంత కఠినమైన పరీక్షకు సిద్ధమయ్యేందుకు విద్యార్థులు పడే శ్రమను మరిచిపోకూడదని తెలిపింది. వ్యవస్థను మోసం చేసే వ్యక్తి వైద్యుడైతే.. సమాజానికి ఎంత హానికరమో ఆలోచించాలని వ్యాఖ్యానించింది. ఈ ఏడాది మే నెలలో నిర్వహించిన నీట్ పరీక్షను రద్దు చేయాలని దాఖలైన పిటిషన్‌పై జస్టిస్ విక్రమనాథ్, జస్టిస్ ఎస్‌వీఎన్ భట్టీలతో కూడిన వెకేషన్ బెంచ్ మంగళవారం విచారణ జరిపింది. ఎన్టీఏ నుంచి సకాలంలో చర్యలు ఆశిస్తున్నామన్న ధర్మాసనం.. తదుపరి విచారణను జులై 8న చేపడతామని తెలిపింది. అంతకుముందు ఇదే అంశంపై విచారణ జరిపిన సుప్రీం ధర్మాసనం.. నీట్-యూజీ (2024) పరీక్ష పవిత్రతకు విఘాతం కలిగిందని వ్యాఖ్యానించింది. దీనికి సమాధానం చెప్పాల్సిన బాధ్యత ఎన్‌టీఏపైనే ఉందని తెలిపింది. ప్రశ్నపత్రం లీకేజీ, ఇతరత్రా అక్రమాలు జరిగినందున ఈ పరీక్షను రద్దు చేయాలని కోరుతూ దాఖలైన పిటిషన్లకు సమాధానం ఇవ్వాలని కేంద్రం, ఎన్‌టీఏలను ఆదేశించింది. అయితే, ఎంబీబీఎస్, బీడీఎస్, ఇతర కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించే కౌన్సెలింగ్ ప్రక్రియను నిలిపివేసేందుకు మాత్రం నిరాకరించిన సంగతి తెలిసిందే.

## నీట్ ఆందోళనలపై ప్రధాని మౌనం

(మొదటి తరువాయి)
రాహుల్ గాంధీ ప్రధాని నరేంద్ర మోదీపై మంగళవారం విమర్శలు గుప్పించారు. పరీక్ష పేపర్ లీక్ (లకు వ్యతిరేకంగా బలమైన విధానాల రూపకల్పనకు పార్లమెంటు భరోసా ఇవ్వాలని డిమాండ్ చేశారు. భాజపా? ఆ కూటమి పాలిత రాష్ట్రాలైన బిహార్, గుజరాత్, హరియాణాల్లో జరిగిన అరెస్టులు పరీక్షలో అవినీతి జరిగిందని రుజువు చేస్తున్నాయని చెప్పారు. నీట్ పరీక్షలో 24లక్షల మందికి పైగా విద్యార్థుల భవిష్యత్తు తారుమారు అయినా మోదీ ఏమీ పట్టనట్లుగా ఎప్పటిలాగే మౌనం వహిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. భాజపా పాలిత రాష్ట్రాలు పేపర్ లీక్‌కు కేంద్రంగా మారాయని మండిపడ్డారు. కాంగ్రెస్ తన మేనిఫెస్టోలో పేపర్ లీకేజీలు కాకుండా కఠిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చిందన్న అంశాన్ని గుర్తు చేశారు. 2024 నీట్ పరీక్ష నిర్వహణలో ఎవరైనా 0.001 శాతం నిర్లక్ష్యం వహించినా క్షుణ్ణంగా పరిష్కరించాలని సుప్రీంకోర్టు మంగళవారం ఆదేశించింది. ఎన్‌టీఏ(ఔ÷ుం) ఆల్ ఇండియా ప్రీ-మెడికల్ ప్రవేశ పరీక్షను నిర్వహిస్తుంది. మే 5న జరిగిన పరీక్షలో విద్యార్థులకు ఇచ్చిన గ్రేస్ మార్కులతో సహా ఫిర్యాదుదారులు లేవనెత్తిన రెండు వేర్వేరు పిటిషన్లను ధర్మాసనం విచారించింది.

## తప్ప చేసిన పోలీసులకు శిక్ష తప్పదు

(మొదటి తరువాయి)

రఘునందన్ రావు హెచ్చరించారు. అక్రమాలకు పాల్పడ్డ వారు శిక్ష అనుభవించక తప్పదన్నారు. మెదక్‌లో ఇటీవల జరిగిన అల్లర్లలో అరెస్టై మెదక్ సబ్ జైల్లో ఉన్న బీజేపీ నాయకులు, కార్యకర్తలను రఘునందన్ రావు పరామర్శించారు. రెండు రోజుల క్రితం జరిగిన మెదక్ ఘటనలో విధి నిర్వహణలో నిర్లక్ష్యం చేసిన పోలీసులను సస్పెండ్ చేయాలని తెలంగాణ డీజీపీ రవికుమార్ గుప్తాను డిమాండ్ చేశారు. ఐజీ రంగనాథ్ అత్యుత్సాహం చూపుతున్నారని వార్నింగ్ ఇచ్చారు. ఫోన్ ట్యాపింగ్‌లో ఏ గతి పట్టిందో మెదక్ పోలీసులకు అదే గతి పడుతుందని.. తాను ఎవరికి బయపడనని హెచ్చరించారు. హిందువులకు ఓ నీతి ..ముస్లింలకు ఓ నీతిలా పోలీసులు వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. మహిళ ఏఎస్ఐను బూతులు తిట్టిన వారిపై కూడా ఏం చర్యలు తీసుకోకపోవడం సిగ్గుచేటన్నారు. రెండు రోజులు తాను సంయమనం పాటించానని చెప్పారు. అరిఫ్ గాయపడి ఏ హాస్పిటల్లో ఉన్నారని ప్రశ్నించారు. అరిఫ్‌ను వెంటనే అరెస్టు చేయాలని.. చట్టాన్ని సమర్థంగా పనిచేయించాలని రఘునందన్ రావు కోరారు.

# ఫిట్నెస్ లేని బస్సులు నడుపుతున్న స్కూల్ యాజమాన్యాలపై చర్యలు

**-ఆర్టీవో కి వినతి పత్రం అందజేసిన బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పగిడి జీడయ్య...**



ప్రజా స్వేచ్ఛ-/మిర్యాలగూడ ప్రతినిధి

మిర్యాలగూడ నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్నటువంటి అన్ని ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు ఫిట్నెస్ లేని బస్సులు నడుపుతూ విద్యార్థుల ప్రాణాలతో చెలగాటమాడుతున్నాయని బీసీ విద్యార్థి సంఘం, మాలమహానాడు విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో మిర్యాలగూడ ఆర్టీవో వీరస్వామి ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ సందర్భంగా బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పగిడి జీడయ్య యాదవ్, మాల మహానాడు విద్యార్థి విభాగం జాతీయ ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి సురేష్ లు మాట్లాడుతూ మిర్యాలగూడ పట్టణంలోని మరియు నియోజకవర్గ వ్యాప్తంగా అనేక ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు పాత బస్సులను కొనుగోలు చేసి వాటికి రంగులు వేసి ఫిట్నెస్ లేకున్నా ఫిట్నెస్ బస్సులుగా చూపిస్తూ బస్సులలో విద్యార్థులను స్కూల్ లోకి తీసుకువస్తూ విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్నాయని ఆరోపించారు. తక్షణమే ఆర్టీవో అన్ని ప్రైవేటు పాఠశాలల లో స్పెషల్ డ్రైవ్ నిర్వహించి ఫిట్నెస్ లేని బస్సులను సీజ్ చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ఫిట్నెస్ లేని బస్సులను నడుపుతున్న ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మాదిగ హక్కుల దండోరా మిర్యాలగూడ పట్టణ అధ్యక్షులు బట్టు శ్రీకాంత్ మాదిగ, మిర్యాలగూడ మండల మైనార్టీ సెల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహమ్మద్ గౌస్, విద్యార్థి సంఘ నాయకులు నాగరాజు, సురేష్, గోపి, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# టి జె యు జిల్లా సమావేశాన్ని జయప్రదం చేయండి



ప్రజా స్వేచ్ఛ-ఆలేరు ఆర్సీ :

యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలోని తెలంగాణ జర్నలిస్టుల యూనియన్ (టి జె యు) కార్యాలయంలో మండల గౌరవ అధ్యక్షులు నోముల రవీందర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశానికి ముఖ్య అధితిగా విచ్చేసిన తెలంగాణ జర్నలిస్టుల యూనియన్ జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ షానూర్ బాబా మాట్లాడుతూ ఈ నెల 20 వ తారికు రోజున జిల్లా కేంద్రంలో జరిగే జిల్లా సమావేశాన్ని మండల టి జె యు సభ్యులు విచ్చేసి కార్యక్రమాన్ని జయప్రదం చేయగలరని కోరారు . ఈ కార్యక్రమానికి టి జె యు రాష్ట్ర అధ్యక్షులు కప్పర ప్రసాద్ రావు మరియు రాష్ట్ర స్థాయి నాయకులు హాజరవుతున్నారని తెలిపారు . జర్నలిస్టుల సమస్యలపైనే ప్రధాన చర్చ ఉంటుందని మీరు అందరూ సమావేశంలో భాగస్వాములై మీయొక్క అభిప్రాయాలు , సమస్యలు రాష్ట్ర అధ్యక్షుల వారి దృష్టికి తీసుకొని పోతే రాష్ట్ర , జిల్లా స్థాయి నాయకులు వాటిని పరిగణనలోకి తీసుకొని పరిష్కార మార్గాన్ని చూపిస్తారని తెలిపారు . ఈ కార్యక్రమంలో టి జె యు మండల ఉపాధ్యక్షులు షేక్ అజీజ్ , టి జె యు మండల ప్రధాన కార్యదర్శి గుర్రం మల్లేష్ నేత , టి జె యు మండల కార్యదర్శి మేడి శ్రీనివాస్ , మండల సహాయ కార్యదర్శి పానుగంటి బాల గంగాధర్ , మండల కోశాధికారి కట్టెకోల రమేష్ గౌడ్ , టి జె యు జిల్లా కార్యవర్గ సభ్యులు గుర్రాల నాగరాజు , టి జె యు మండల కార్యవర్గ సభ్యులు గుర్రం సురేష్ నేత తదితరులు పాల్గొన్నారు .

# గాజు మని చరణ్ పుట్టినరోజు సందర్భంగా వృద్దులకు అన్నదానం

**-యువ నేతాజీ ఫౌండేషన్ ఆధ్వర్యం లో312వ రోజు అన్నదాన కార్యక్రమం.**



ప్రజా స్వేచ్ఛ- ప్రతినిధి/వరంగల్

యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ వారి ఆధ్వర్యంలో వరంగల్ జిల్లాకు చెందిన గాజు చందు – లక్ష్మీ ప్రసన్న దంపతుల కుమారుడు గాజు మని చరణ్ పుట్టినరోజు సందర్భంగా గాజు చందు – లక్ష్మీ ప్రసన్న దంపతుల సహకారంతో స్వయంకృషి మహిళా సొసైటీ వృద్ధాశ్రమం ములుగు రోడ్డు , హనుమకొండ లో ఉన్న వృద్ధులకు 312వ రోజు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గాజు చందు – లక్ష్మీ ప్రసన్న,గాజు మని చరణ్ , కృష్ణ,యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ అధ్యక్షులు కొత్తకొండ అరుణ్ కుమార్,వరంగల్ పోలీస్ కానిస్టేబుల్ కన్నె రాజు ( స్విమ్మర్ రాజు ),కానిస్టేబుల్ బొట్టు కమలాకర్,కోలా రాజేష్,ప్రభుత్వ ఉపాధ్యాయుడు గజ్జెల సుమన్, అలువల పృథ్వీ,ఉప్పరపల్లి రాజ్ కుమార్,మునిగల రాంప్రసాద్ ,సృజన, జ్యోతి, భావన,బిటుకూరి యాకయ్య,పాలకుర్తి విష్ణు , ఎస్.కె ముస్తఫా,లీగల్ అడ్వైజర్ రాచకట్ల కృష్ణ ( హైకోర్ట్ అడ్వకేట్ ), ఊరటి రవికుమార్,యాద రవి కుమార్,చెలిమల్ల అశోక్ కుమార్, తూనం రాము,సి.ఐ.ఎస్.ఎఫ్ కానిస్టేబుల్ వైనాల రమేష్,మోడెం రాజశేఖర్ గౌడ్,నాగవెల్లి కార్తిక్, పాల్గొన్నారు.

# జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయంలో విద్యా వైద్య సేవలు పై సమావేశం నిర్వహించిన జడ్పీ చైర్మన్




ప్రజా స్వేచ్ఛ- ఆలేరు ఆర్సీ :

యాదాద్రి భువనగిరి జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయంలో జిల్లా పరిషత్ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి అధ్యక్షతన 4వ స్థాయి కమిటీ (విద్యా మరియు వైద్య సేవలు) సమావేశం జరిగినది. ఈ సమావేశములో జిల్లా పరిషత్తు ముఖ్య కార్యనిర్వాహణాధికారి శోభారాణి, ఉప ముఖ్య కార్యనిర్వాహణాధికారి డి.విష్ణువర్ధన్ రెడ్డి , ఆలేరు జడ్పిటిసి డాక్టర్ కుడుదుల నగేష్ మరియు జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# బుట్టాయిగూడెం అంగన్వాడీ కేంద్రలలో కోడిగుడ్లను పగలు గొట్టిన దొంగలు



ప్రజా స్వేచ్ఛ- /కన్నాయిగూడెం

మండలంలోని బుట్టాయిగూడెం గ్రామంలో గుర్తుతెలియని వ్యక్తులు అంగన్వాడీ కేంద్రం లోని తాళ్ల లు పగలగోటారు అంగన్వాడీ కేంద్రం లో రెండవ సెంటర్ ఉన్న మూడు వందల కోడిగుడ్లు ఐదు సెంటర్ లో 400 కోడిగుడ్లులను దుండగలు నెల మీద ధ్వంసం చేశారు అంతే కాదు దానికి పక్కనే ఉన్న మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలకు మంగళవారం రోజు న ఉదయం పిల్లలు బడికి వెళ్లి చూడుగా పాఠశాల ప్రతి గదులలో అంగన్వాడీ సెంటర్ కోడిగుడ్లును పగలగోటారు పాఠశాల ఈ సంఘటన వెలుగులోనికి వచినట్లుగా స్థానికులు తెలిపారు

# అనారోగ్యంతో ఉపాధ్యాయుడు మృతి..



ప్రజా స్వేచ్ఛ- రెంజల్

రెంజల్ మండలం బోర్గం పాఠశాల ఉపాధ్యాయులు ఈసంపల్లి గంగాధర్ అనారోగ్యంతో మృతి చెందడం విద్యార్థుల బోధనకు తీవ్ర విగాథం ఏర్పడిందని పీఆర్ టీయూ మండల శాఖ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబానికి భగవంతుడు అండగా నిలవాలని పీఆర్ టీయూ మండల శాఖ అధ్యక్ష కార్యదర్శులు సోమలింగం గౌడ్ ,సాయి రెడ్డిలు కోరారు. ఉపాధ్యాయుడు మృతి చెందడంతో బోర్గం గ్రామంలో విషాదఛాయలు నెలకొన్నాయి.

# ప్రభుత్వ పాఠశాలలో అకస్మిక పర్యటన చేసిన ఎమ్మెల్యే -బిఎల్ఆర్






ప్రజా స్వేచ్ఛ-/మిర్యాలగూడ ప్రతినిధి

మిర్యాలగూడ వేములపల్లి మండలంలోని పలు ప్రభుత్వ పాఠశాలాలను, ప్రభుత్వ వసతి గృహాలలో అకస్మిక పర్యటన చేసిన మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి – బిఎల్ఆర్ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల వసతులను, మధ్యాహ్న భోజన సదుపాయాలు , టీచర్స్ రిజిస్టర్ పరిశీలించి నిర్లక్ష్యం ఉంటే వెంటనే వారిని తొలగిస్తామని సూచనలు చేశారు... అలాగే ప్రభుత్వ వసతి గృహాలలో విద్యార్థులతో మాట్లాడి అక్కడి సౌకర్యాల గురించి తెలుసుకున్నారు ... సదుపాయాలు సరిగాలేని చోట సంబంధిత అధికారులతో మాట్లాడి వారిపై చర్యలు తీసుకోవాలని తెలియజేశారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం పాఠశాలలో విద్యార్థులకు సరైన సదుపాయాలు కల్పిస్తూ వారికి నాణ్యమైన విద్యను అందిస్తే వారు ప్రభుత్వ పాఠశాలల పై మొగ్గు చూపుతారని అన్నారు.... అధికారులకు , ఉపాధ్యాయులు నిర్లక్ష్యం వహిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు... మిర్యాలగూడ నియోజకవర్గ పరిధిలోని ప్రతీ ప్రభుత్వ పాఠశాలకు మేము అకస్మిక తనిఖీలు నిర్వహిస్తామని అన్నారు.. ఈ కార్యక్రమంలో, యంఈఓ కాంగ్రెస్ నాయకులు మరియు బిఎల్ ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

# రాహుల్ గాంధీ జన్మదినోత్సవ వేడుకలు సందర్భంగా ఆహ్వానం



ప్రజా స్వేచ్ఛ- ఆలేరు ఆర్సీ :

పార్లమెంట్ ఫ్లోర్ లీడర్ అఖిల భారత కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు యువజన కాంగ్రెస్ విద్యార్థి సంఘం చైర్పర్సన్ దేశ్ కీ నేత రాహుల్ గాంధీ జన్మ దినోత్సవం సందర్భంగా మన ఆత్మకూరు(ఎం)మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయం ఎదుట జన్మదినోత్సవ వేడుకలను ఏర్పాటు చేయడం జరుగింది. కావునా నేడు(తేదీ:19/06/2024 న)ఉదయం 10:00 గం.లకు మండల కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కార్యదర్శులు బిఎల్ఓ లు యువజన కాంగ్రెస్, ఎన్ఎస్యూఐ, కిసాన్ సెల్, మహిళా కాంగ్రెస్, బీసీ సెల్, ఓ బి సి సెల్, ఎస్సీ సెల్, ఎస్ టి సెల్, మైనారిటీ సెల్ కార్మిక సంఘం, తదితర అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు అభిమానులు అందరూ హాజరు కావాలని మండల కాంగ్రెసు పార్టీ అధ్యక్షుడు యాస లక్ష్మారెడ్డి పత్రికలకు విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు.

# ప్రయివేటు పాఠశాలల్లో అధిక ఫీజు వసూళ్ళని నియంత్రించాలి

**-టియస్ వివిన్ జెఏసి నాయకులు పంతం విజయేందర్**



ప్రజా స్వేచ్ఛ- న్యూస్ తొర్రూరు ....

స్థానికడివిజన్ కేంద్రం లో ప్రయివేట్ పాఠశాలల్లో అధిక ఫీజుల వసూళ్లకు పాల్పడుతున్న ప్రయివేట్ పాఠశాల యాజమాన్యం పై చర్యలు తీసుకోవాలని విద్యార్థి నిరుద్యోగ జె ఏ సి రాష్ట్ర నాయకులు పంతం విజయేందర్ అన్నారు తొర్రుర్ డివిజన్ కేంద్రం లో ఏర్పాటు చేసిన విద్యార్థుల సమావేశం లో వారు మాట్లాడుతూ.విద్యను వ్యాపారంగా మలుచుకొని కొన్ని ప్రయివేట్ పాఠశాలలను యజమాన్యాలు విద్యార్థుల తల్లిదండ్రులపై అధిక ఫీజు భారాన్ని మోపుతూ,పాఠ్యపుస్తకాలు అల,టై బెల్టులు పేరుతో వేలాది రూపాయల దండుకుంటున్నారు అందుకే తక్షణమే అధిక ఫీజు వసూళ్లు ను విద్యాశాఖ అధికారులు నియంత్రించాలని కోరారు లేని పక్షంలో మా సంఘాల ఆధ్వర్యంలో ఆయా పాఠశాలల ముందు ధర్నాకార్యక్రమంలు నిర్వహిస్తాయమని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో సంఘము నాయకులు శ్రీనివాస్,ప్రావీన,కీర్తన తదితరులు పాల్గొన్నారు.

# కుల జనగణన నిర్వహించిన తర్వాత స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని ఎమ్మార్వో గారికి వినతి పత్రం అందజేత !



ప్రజా స్వేచ్ఛ- ఎల్బీనగర్

బిసి కులాలు ఉద్యమ పోరాట సంఘం మంచిర్యాల జిల్లా కన్వీనర్ ఆడేపు లక్ష్మి నారాయణ గారు మాట్లాడుతూ స్థానిక సంస్థలైన గ్రామ పంచాయతీలకు వార్డు మెంబర్లు సర్పంచ్ మరియు ఎంపీటీసీ జెడ్పిటిసి మండల అధ్యక్షుల ఎన్నికలను బీసీలకు రిజర్వేషన్లు ఏర్పరిచిన తర్వాతనే కులగనన చేసిన తర్వాతనే ఎన్నికలు నిర్వహించాలని జన్నారం మండలం బీసీ సంఘం సభ్యులు మండల ఎంఆర్ఓ గారికి వినతిపత్రం అందజేసినారు. అసెంబ్లీ ఎన్నికలకు ముందు కామారెడ్డిలో నిర్వహించిన సభలో బీసీ డిక్లరేషన్ ప్రకటనలో స్థానిక సంస్థలకు 42 శాతము బీ సీ లకు రిజర్వేషన్ లు ఏర్పాటు చేస్తామని ప్రకటించినందున ఆ ప్రకటన అనుసరించి జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతము రిజర్వేషన్లు కల్పించడానికి వెంటనే బీసీ కులాల జనగణన చేపట్టిన తర్వాత స్థానిక సంస్థలు ఎన్నికల నిర్వహించాలని జన్నారం మండల బీసీ సంఘం సభ్యులు కోరినారు ఈ కార్యక్రమంలో బిసి కులాల ఉద్యమ పోరాట సంఘం కరీంనగర్ జోన్ కన్వీనర్ కే ఏ నరసింహులు గారు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కన్వీనర్ కోడూరు చంద్రయ్య గారు కో కన్వీనర్ కదార్ల నరసయ్య గారు జన్నారం మండల బిసి సంఘం ఉపాధ్యక్షుడు గూడ అశోక్ గారు ముదిరాజ్ సంఘం జన్నారం మండలం ఉపాధ్యక్షుడు అయిలవేణి రవి గారు మున్నూరు కాపు సంఘం నాయకుడు దాసరి శ్రీనివాస్ గారు విశ్వబ్రాహ్మణ సంఘం నాయకుడు దోనోజు శ్రీనివాస్ గారు బాదంపెల్లి ఎం పి టీ సీ కాసెట్టి రాజన్న గారు విశ్వకర్మ సంఘం నాయకుడు రామచందర్ గారు తదితరులు పాల్గొన్నారు

# వీధి కుక్కల దాడిలో 42 రోజుల పసికందు మృతి

**-వీధి కుక్కల దాడిలో ఎంతోమంది బలి అవుతున్నా కూడా పట్టించుకోని అధికారులు**



ప్రజా స్వేచ్ఛ- న్యూస్ తొర్రూర్...

వీధి కుక్కల దాడిలో ఓ చిన్నారి మరణించిన దారుణ ఘటన మహబూబాబాద్ జిల్లా తొర్రూరు మండలం మడిపల్లి గ్రామంలో సోమవారం చోటుచేసుకున్నది. అభం శుభం తెలియని 42 రోజుల క్రితం పుట్టిన పసికందును వీధి కుక్కలు దాడి చేయగా వరంగల్ ఎంజీఎం కు తరలించి చికిత్స అందిస్తున్న క్రమంలో మరణించినాడు. మడిపల్లి గ్రామానికి చెందిన నకేర కంటి ముత్తయ్య ఉప్పలమ్మ దంపతుల కూతురును నెల్లికుదురు మండలం చిన్న ముప్పారం గ్రామానికి చెందిన దర్శనం ముత్తయ్య కొడుకు తో వివాహం జరిగింది. వీరికి రెండవ సంతానంగా బాబు జన్మించాడు బాబు జన్మించిన సందర్భంలో ఆనందంతో ఇరు కుటుంబాలు ఉన్నాయి ఇంతలోనే వీధి కుక్కల రూపంలో ఆ బాలుడికి ఆయుష్షు తీరిపోయింది ఈ సంఘటనతో ఇరు కుటుంబాలతోపాటు ఇరు గ్రామాలలో కూడా విషాదఛాయలు అమ్ముకున్నాయి. ఈ ఘటనతో గ్రామాల్లోని ప్రజలు దిగ్భ్రాంతికి గురి అయ్యారు. కానీ రాష్ట్రం లో గత కొన్ని నెలలుగా ఇలాంటి సంఘటనలు చాలానే జరిగిన పలుమార్లు వీధి కుక్క దాడులు జరుగుతూ... పసిప్రాణాలు పోతున్న గాని వీధి కుక్కల గురించి ఉన్నతాధికారులు, గ్రామస్థాయి అధికారులు కూడా ఎవరు పట్టించుకోకుండా ఉండడాన్ని ప్రజలు తప్పుపడుతున్నారు. ఎంతోమంది చిన్న పిల్లల మరణాలు చూసి కూడా ప్రభుత్వం స్పందించడం లేదు తెలియని అయోమయ స్థితిలో ప్రజలు ఉన్నారు. ప్రస్తుత సమాజంలో మనుషులు మానవతా విలువలు మరిచిపోయి జంతు ప్రియులం అంటూ... కుక్కలకి అధికంగా మాంసాన్ని అలవాటు చేయడం వలన కుక్కలు అందరినీ కరుస్తూ.... చిన్నపిల్లలను చంపేస్తున్నాయి. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి వీధి కుక్క ను నియంత్రించాలని వివిధ గ్రామాలలోని ప్రజలు కోరారు.

# మున్నేరు నుంచి పాలేరు వరకు గ్రావిటీ కాలువకు ప్రతిపాదన

**-పొంగులేటి ప్రసాద్ రెడ్డి వద్ద ఇరిగేషన్ అధికారుల ప్రస్తావన**



ప్రజా స్వేచ్ఛ- ఖమ్మం జిల్లా

కూసుమంచి మున్నేరు నుంచి పాలేరు వరకు గ్రావిటీ కాలువను నిర్మించడం ద్వారా పాలేరు నియోజకవర్గ ప్రజలకు సాగునీరు, తాగునీరుకు ఇబ్బందులు లేకుండా ఉంటుందని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పొంగులేటి ప్రసాద్ రెడ్డి వద్ద ఇరిగేషన్ డీఈ రమేష్ రెడ్డి, ఇతర అధికారులు ప్రస్తావించారు. దీనికి పొంగులేటి ప్రసాద్ రెడ్డి సుముఖత వ్యక్తం చేసి ఈ విషయాన్ని తన సోదరుడు, మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డితో చర్చించి అమలు చేద్దామని హామీ ఇచ్చారు. నియోజకవర్గ అభివృద్ధికి మంత్రి పొంగులేటి కట్టుబడి ఉన్నారని ప్రసాద్ రెడ్డి తెలిపారు. పాలేరు క్యాంపు కార్యాలయంలో మంగళవారం నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో సమావేశం అయిన సందర్భంగా పై విషయం చర్చకు వచ్చింది.

## గవ్వల ఐలయ్య పార్థివా దేహానికి నివాళులు అర్పించిన మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి



ప్రజా స్వేచ్ఛ- ఆలేరు ఆర్సీ :

యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలం బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ సీనియర్ నాయకులు గవ్వల ఐలయ్య నిన్న రోడ్డు ప్రమాదంలో చనిపోవడం జరిగింది. కావున వారి పార్దివా దేహానికి మృతి చెందిన విషయం తెలుసుకున్న ఆలేరు తాజా మాజీ శాసనసభ్యులు గొంగిడి సునీత మహేందర్ రెడ్డి మృతుని పార్థివాదేహనికీ పూలమాల వేసి వారి ఆత్మకు శాంతి చేకూరాలని వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేయండం జరిగింది. ఈ కార్యక్రమంలో జడ్పీ కో ఆప్షన్ మెంబర్ ఎండీ ఖలీల్, మాజీ జడ్పీటీసీలు రామకృష్ణ రెడ్డి, పాండరి, ఎంపీపీ తాండ్ర అమరావతి శోభన్, జడ్పీటీసీ రాములు గ్రామ శాఖ అధ్యక్షులు, బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## యక్షగానం కళాకారుడు గడ్డం మురళి మృతికి సంతాపం తెలిపిన ఎంఆర్పీఎస్ మండల అధ్యక్షుడు మేడి శ్రీనివాస్

**-కళాకారుల కోటాలో కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలి**



మృతుడు యక్షగానం కళాకారుడు గడ్డం మురళీ

ప్రజా స్వేచ్ఛ- ఆలేరు ఆర్సీ :

యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం) మండల పరిధిలోని తుక్కాపురం గ్రామానికి చెందిన చిందు యాక్షగాన కళాకారుడు గడ్డం మురళి సోమవారం మృతి చెందారు . వారి మృతికి ఎం ఆర్ పి ఎస్ మండల అధ్యక్షులు మేడి శ్రీనివాస్ మాదిగ సంతాపం తెలుపుతూ మృతి చెందిన చిందు యాక్షగాన కళాకారుడు గడ్డం మురళి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు . కళాకారుల కోటాలో కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

## ఎమ్మెల్యే పాయం ని పరామర్శించిన రెడ్డి సంక్షేమ సమాఖ్య



పినపాక /ప్రజా స్వేచ్ఛ

మణుగూరు పట్టణం లో ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు గమాతృమూర్తి రాములమ్మ మృతి కి సంతాపం ప్రకటించి రాములమ్మ చిత్రపటానికి పూలతో నివాళులుఅర్పింఛి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి ని తెలియజేసారు ఈ కార్యాక్రమం లో రెడ్డి సంక్షేమ సమాఖ్య మణుగూరు అధ్యక్షులు నాసిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి, సామా శ్రీనివాస రెడ్డి (కాంగ్రెస్ పార్టీ నాయకులు),మైత్రి వెంకట్ రెడ్డి,హెూండా షోరూం,సామా శ్రీనివాస రెడ్డి (వసుంధర రైస్ మిల్ ) రెడ్డం శంకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీ. మల్లు రవిని సన్మానించిన కేశవులు



ప్రజా స్వేచ్ఛ -హైదరాబాద్

నాగర్ కర్నూల్ ఎంపీ డాక్టర్ మల్లు రవిని ఆయన స్వగృహంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గుర్రం కేశవులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందచేశారు. ఈ సందర్భంగా కేశవులు ఆమనగల్లు మండల అభివృద్ధికి సహకరించాలని ఆమనగల్లు మున్సిపాలిటీకి ప్రత్యేక నిధులు కేటాయించాలని కోరగా మల్లు రవి సానుకూలంగా స్పందించినట్లు కేశవులు తెలిపారు. ఈ కార్యక్రమంలో బికుమాండ్ల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ ఏ ల పదోన్నతుల ప్రక్రియ పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలి

**-రాయి పెల్లి యాకయ్య ఎస్ జి టి**

ప్రజా స్వేచ్ఛ- న్యూస్/తొర్రూర్

ప్రస్తుతం తెలంగాణ ప్రజా ప్రభుత్వం నిర్వహిస్తున్న ఉపాధ్యాయుల పదోన్నతుల ప్రక్రియ పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలని ఎట్టి పరిస్థితిలో ఈ ప్రక్రియను నిలుపుదల కాకుండా చూడాలని కొమ్మనపల్లి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సీనియర్ ఎస్ జి టి రాయపల్లి యాకయ్య ప్రభుత్వాన్ని కోరారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం పదోన్నతుల ప్రక్రియను ప్రారంభించి గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులుగా పదోన్నతి కల్పించి స్కూల్ అసిస్టెంట్ల పదోన్నతులు మధ్యలోనే నిలిపివేయడం వల్ల వేల మంది ఉపాధ్యాయులు నిరాశ నిస్పృహకు లోనయ్యారు దీనితో పాటు బదిలీల ప్రక్రియ కూడా నిలిచిపోవడం చాలా బాధించింది అనంతరం ఏర్పడిన నూతన ప్రజా ప్రభుత్వం పదోన్నతులను నిర్వహించడంలో చర్యలు తీసుకోవడం చాలా సంతోషకరం అయినప్పటికీ వివిధ రకాల కారణాలతో ప్రక్రియను ముందుకు తీసుకుపోయే సందర్భంలో న్యాయపరంగా ఇబ్బందులు రావడం వలన విద్యావ్యవస్థ ప్రమాదంలో పడే అవకాశం ఉంది కావున ప్రస్తుత ప్రమోషన్ లో ఒకటి కంటే ఎక్కువ ప్రమోషన్ పొందే ఉపాధ్యాయుల విషయంలో అయితే నేమి TET మరియు NON TET విషయంలో LFL H M ప్రమోషన్ కి అర్హత TTC ,B.ED విషయంలో అదేవిధంగా S G T లకు పండిట్ పీఈటి లకు పదోన్నతి విషయంలో న్యాయపరమైన చిక్కులు తొలగిపోయేలా చర్యలు తీసుకొని ఉపాధ్యాయులకు విద్యావ్యవస్థకు నష్టం జరగకుండా పదోన్నతులు నిర్వహించాలని గత 22 సంవత్సరాలుగా ఎస్జీటీగా పనిచేస్తూ పదోన్నతి పొందుతున్నామనేటువంటి సంతోషంలో గత సెప్టెంబర్ నుంచి ఇప్పటివరకు ఆ ప్రక్రియ అలా గే నిలిచిపోవడం మళ్లీ ఇప్పుడు ఆటంకాలు రావడం చాలా బాధాకరం ఎంతో మంది ఉపాధ్యాయులు పదోన్నతులు మరియు బదిలీలకు కొండంత ఆశతో ఎదురుచూస్తున్నారని తక్షణమే ఈ విషయాన్ని సరియైన మార్గంలో తీసుకుపోయే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు విద్యా సంవత్సరం ఆరంభమైనది కావున త్వరగా ఈ ప్రక్రియను పూర్తి చేస్తే విద్యార్థులకు బి నష్టం జరగకుండా ఉంటుందనే విషయాన్ని కూడా దృష్టిలో పెట్టుకొని తగిన చర్యలు తీసుకోవాలని కోరారు

## తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తిని కలిసిన రంగారెడ్డి జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు



ప్రజా స్వేచ్ఛ-ఎల్బీనగర్

గౌరవ తెలంగాణా హైకోర్టు న్యాయముర్తి మరియు రంగా రెడ్డి జిల్లా పోర్టుఫోలియో జడ్జి సామ్ కోషి గారిని మర్యద పుర్వకంగా కలసిన రంగారెడ్డి జిల్లా కోర్టుల న్యాయవాద సంఘం అధ్యక్షులు కొండల్ రెడ్డి, ఉపాధ్యక్షులు రాజెందర్ రెడ్డి, ప్రధానా కార్యదర్శి గులగారి కృష్ణా మరియు వారి కార్యవర్గం సభ్యులు. అధ్యక్షులు కొండల్ రెడ్డి, కార్యదర్శి కృష్ణా గులగారి పోర్టుఫోలియో జడ్జి గౌరవ సామ్ కోషి గారిని రంగారెడ్డి జిల్లా కోర్టు ప్రాంగణంలో ప్రస్తుత మహిళా బార్ పొడిగింపు అంశం పై వినతిపత్రం అందజెసారు. పోర్టుఫోలియో జడ్జిగారు సానుకులంగా స్పందించారు.

## ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడిగా వల్లపు దాసు నాగయ్య



ప్రజా స్వేచ్ఛ-/మిర్యాలగూడ ప్రతినిధి:

మాదిగ కుల హక్కుల కోసం పోరాటం చేస్తున్న మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి నల్గొండ జిల్లా కమిటీ ఆదేశాల మేరకు మంగళవారం వేములపల్లి మండల అధ్యక్షులుగా వల్లపుదాస్ నాగయ్య ను ఏకగ్రీవంగా ఎంపిక చేయడం జరిగింది. ఈ సందర్భంగా నాగయ్య మాట్లాడుతూ నాకు ఈ బాధ్యతలు అప్పగించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేస్తూ జాతి కోసం జాతి అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తానని అన్నారు.అదేవిధంగా మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి స్థాపించి వచ్చే నెల జులై 07నాటికి 30 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా మహా జననేత మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ అధ్యక్షతన 2024 జూలై 7వ చలో వరంగల్ మాదిగల ఆత్మగౌరవ కవాతు ను విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ మండల కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎం.ఎస్.పి జిల్లా అధ్యక్షులు బక్రం శ్రీనివాస్,ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు ఇరుగు శ్రీశైలం, మిర్యాలగూడ నియోజకవర్గ ఇన్చార్జి మచ్చ ఏడుకొండలు,నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్ ను మర్యాదపూర్వకంగా కలిసిన

**-కలెక్టర్ జితేష్ వి. పాటిల్**



ప్రజా స్వేచ్ఛ- /భద్రాద్రి ప్రతినిధి /

నూతన కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన నేపథ్యంలో మంగళవారం సాయంత్రం జిల్లా కోర్టు సముదాయంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్ ను మర్యాదపూర్వకంగా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.

## భద్రాద్రి కొత్తగూడెం నూతన కలెక్టర్ ను కలసిన

**-జిల్లా నాన్ గెజిటెడ్ సంఘ అధ్యక్ష కార్యదర్శులు.**



ప్రజా స్వేచ్ఛ- /భద్రాద్రి ప్రతినిధి /

జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ ని మర్యాద పూర్వకంగా కలవటం జరిగినది ఈ కార్యక్రమం లో జిల్లా అధ్యక్షులు అమర నేని రామరావు కార్యదర్శి కె. సాయి భార్గవ్ చైతన్య కేంద్ర సంఘ కార్యదర్శి జి.వీరబాబు కోశాదికారి జే. సోమయ్య జాయింట్ సెక్రటరీ ఉష ,ఉషారాణి , sk జానిమియా ,రాజు ,నరసింహా రావు ,రాంబాబు ,కబీర్, పవన్ ,రామస్వామి ,తదితరులు పాల్గొన్నారు

## విక్రం నగర్ సిపిఐ ఎంఎల్ భీమ్ సింగ్ సంస్మరణ సభ



ప్రజా స్వేచ్ఛ- ఖమ్మం జిల్లా

విక్రమ్ నగర్ సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ గ్రామ సీనియర్ నాయకులు భూక్య భీమ్ సింగ్ సంస్మరణ సభ కొనిజర్ల మండలం విక్రమ్ నగర్ గ్రామంలో గ్రామ నాయకులు లాకావత్ భా షా..అధ్యక్షతన జరిగింది. ముందుగా స్థూపావిష్కరణ అరుణోదయ సంస్కృతిగా సమైక్య రాష్ట్ర అధ్యక్షులు నాగన్న ఆవిష్కరించారు. జెండాను అఖిల భారత రైతు కూలీ సంఘం రాష్ట్ర నాయకులు ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు నాగన్న పౌర హక్కుల సంఘం రాష్ట్ర నాయకులు విప్లవ కుమార్ సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ వైరా సబ్ డివిజన్ కమిటీ కార్యదర్శి ఎస్.కె ఖాసిం మాట్లాడుతూ కామ్రేడ్ భీమ్ సింగ్గ్రా విక్రమ్ నగగ్రామంలో ప్రజలను సమీకరించి పోడు భూములను కొట్టించడంలో పాత్ర పోషించాడు. చుట్టుపక్క గ్రామాల ప్రజలను సమీకరించి ఈ గ్రామంలో పోడు భూములను సాధించడంలో ప్రధాన పాత్ర పోషించాడు. భూమి కోసం భుక్తి కోసం సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో జరుగుతున్న పోరాటాలకు నాయకత్వం వహించాడు దున్నేవానికి భూమి కావాలని పోరాడాడు గ్రామంలో అనేక నిర్బంధాలు వచ్చిన సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జెండాను వదలకుండా ప్రజా పోరాటంలో భూమి పోరాటాల్లో పాల్గొన్నారు. అలాగే సారా వ్యతిరేక ఉద్యమంలో పాల్గొన్నాడు గ్రామ ప్రజలకు భీమ్ సింగ్ భూమి పంపకంలో ఇళ్ళ నిర్మాణంలో పాలుపంచుకున్నాడు ఆనాడు పార్టీలో తప్పుడు నిర్ణయల ను వ్యతిరేకించాడు గాదె మాధవ రెడ్డి గారితో పాటు అమరులైన కామ్రేడ్స్ శ్రీశైలం వల్లూరి వెంకయ్య గార్లకు సహచరులుగా ఉండేవాడు భీమ్ సింగ్ తో పాటు గ్రామానికి చెందిన అమరులైన జర్పల వెంకట్రావు భూక్య వెంకటి బాణోత్ శ్రీరామ్ దుంప రాములు చింతల ఎంకయ్య గుగులోత్ మీరి తదితర ఎందరో కామ్రేడ్స్ పేద ప్రజల కోసం పోరాడి అమరులైనారు ఈరోజు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పేద ప్రజల పట్ల పక్షపాతంతో వ్యవహరిస్తున్నారు దశాబ్దాలుగా పేదలు ఆదివాసీలు లంబాడి గిరిజనులు సాగు చేసుకుంటున్న భూములకు పట్టాలిచ్చి హక్కు పత్రాలు కల్పించడంలో పాలకులు విఫలమయ్యారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఆదివాసీల హక్కులను లంబాడి హక్కులను నిర్వీర్యం చేస్తున్నారు. ఆదివాసుల భూములను లంబాడి గిరిజన భూములను వారికి హక్కులు లేకుండా కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ సంస్థలకి బహుళ జాతి సంస్థల కి తాకట్టు పెడుతున్నారు. దేశంలోనే కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలకు, వ్యతిరేకంగా ప్రజలు ఐక్యంగా పోరాడాలని ఈ ప్రాంతంలో పోడు భూములను సాగు చేసుకుంటున్నా ఆదివాసీలకు లంబాడీలకు గిరిజనేతరులందరికీ అటవీ హక్కుల చట్టం ప్రకారం పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని విద్యుత్ సౌకర్యం కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## ప్రభుత్వం జర్నలిస్టులకు జీవనభృతుని కల్పించాలి

ప్రజా స్వేచ్ఛ- /మహబూబాబాద్

అక్షరం అనే ఆయుధం తూటా కన్నా పదునైనది. ఏ వ్యవస్థలోనైనా అవినీతి చేయాలని ఆలోచన వస్తే చాలు వామ్మో జర్నలిస్టుల కంట్లో పడ్డామా ఇంకా ఏమైనా ఉందా! అనే కోణాన్ని కలిగి ఉన్న (4వ పిల్లర్) జర్నలిజం.

### జర్నలిజం కత్తి మీద సాము లాంటిది

ఒక తల్వార్ నిలువుగా ఉంటే అది తగిలితే గాయం అవుతుందని తెలిసిన, దానిపై నడుస్తూ కలం అనే ఆయుధంతో ప్రజా సమస్యల పరిష్కారానికి ముందుకు సాగుతూ, ఆ పదునైన తల్వార్ తన శరీరాన్ని గాయ పరుస్తున్న , తన శరీరంలో నుండి రక్తం భూమి పాలు అవుతుందని తెలిసిన ప్రమాదానికి ఎదురు నడుస్తూ తన కలం అనే ఆయుధంతో తన కంటి ముందు ఉన్న సమస్యల పరిష్కారానికి నిరంతరం శ్రమిస్తూ, ఎన్నో ఒత్తిడళ్లకు తలవంచకుండా, మార్పు దిశగా సమస్యలను ఎల్లవేళలా తన కలంతో (ప్రింట్ మీడియా), తన గలంతో ( ఎలక్ట్రానికల్ మీడియా) ద్వారా సమస్యలను వెలిగెత్తి తెలియపరుస్తూ, సమస్యల పరిష్కారానికి ఎల్లవేళలా కృషి చేస్తూ, ప్రపంచంలో వెలుగులు తీసుకు వచ్చేందుకు నిరంతరం కృషి చేసే ది కేవలం జర్నలిస్టు. అనే నా అభిప్రాయ జీత బత్యాలు లేకపోయిన జర్నలిస్ట్ అనిపించు కోవాలనే మక్కువతో ఎంతోమంది యువత ఈ వృత్తిలోకి వస్తు ప్రశ్నించే గొంతులు పెరుగు తుండడం గమనార్థం మరి కొత్తగా వస్తున్న జర్నలిస్టులకు సీనియర్ జర్నలిస్టుల అనుభవాలను తెలియపరిచి వారి అనుభవాన్ని జూనియర్లకు తెలియపరిచే సీనియర్ జర్నలిస్టులు మౌనం



వహిస్తుండడం బాధాకరం. ప్రజలకు సమస్యలు కనబడు తున్న ఎవరో రావాలి మార్పు తేవాలి అనుకుంటూ నా కెందుకులే, నా కుటుంబం మాత్రమే బాగుంటే చాలు అనుకునే రోజులు ఇవి, అలాంటి సమస్యలకు ఎదురు వెళ్తే ప్రాణహాని ఉందని తెలిసినా కేవలం జర్నలిస్టులు మాత్రమే మార్పు మేము మాత్రమే ప్రపంచానికి తెలియ పరచగలం, సమస్య పరిష్కారానికి మేమే ముందు వరసలో నిలబడతాం అంటూ ఉండే వ్యక్తులే విలేకరులు ఎప్పటి కప్పుడు కొత్త సమాచారాన్ని మేమే ముందు ప్రపంచానికి తెలియపరచాలని వృత్తిమీద మమకారంతో విలేకరులు కోడి కూసిన సమయం నుండి ప్రజలు మేలుకునే లోపే కలం అనే ఆయుధంతో అక్షరాల రూపంలో ప్రపంచాన్ని మేలుకొలుపుతూ మార్పు కోసం నిరంతరం శ్రమిస్తూనే ఉంటుండడంతో కుటుంబ సభ్యుల వద్ద ఎన్నో మాటలు పడుతున్న జర్నలిజం వృత్తిమీద ప్రేమ మమకారాలతో అడుగులు వేస్తూ నిజాలను నిక్కాస్గా వెలుగెత్తుతూ కొనసాగుతున్న జర్నలిస్టులకు ప్రేమతో నా హృదయపూర్వక అభినందనలు. జర్నలిస్టు వృత్తిపై మక్కువతో వస్తున్న జర్నలిస్టులకు సీనియర్ల నుండి సూచనలు అంతంత మాత్రం ఉండడంతో కొత్తగా వచ్చినవారు నచ్చిన విధముగా వారిదైన శైలిలో సమస్యను రాస్తూ వినిపిస్తూ ముందుకు కొనసాగుతున్నారు.

### ప్రజల్లో వినిపిస్తున్న మాటలు

జర్నలిస్టులకు కుటుంబాలు ఉండవా? ఇంట్లో ఎలా గడుస్తుంది , ఏమి రాకుండానే పొద్దు నుండి రాత్రి దాకా తిరుగుతారా? ఆదాయం చాలా ఉంటుందనుకుంటా బయట వారికి తెలియపరచనీయరు అంటూ ప్రజల్లో గుసగుసలు. జర్నలిస్టులకు వారు పనిచేసే సంస్థల యాజమాన్యం (డబ్బులు) జీతభత్యాలు ఇవ్వకపోగా వారి సంస్థలలో పనిచేయుటకు యాడ్స్ లాంటివి సంస్థకు పనిచేసే రిపోర్టర్ సే తిరిగి చెల్లించాల్సి ఉంటుంది. జర్నలిజం మీద మక్కువతో కుటుంబంలోని పెద్దలు ఏమంటున్న పడుతూ , ఇష్టమైన వృత్తిని కొనసాగుతూ, వేరే పనులలో ఇమడలేక నరకాన్ని అనుభవించే వ్యక్తి జర్నలిస్ట్.

### ప్రభుత్వాలు జర్నలిస్టులను ఆదుకోవాలి

ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా ఉండే జర్నలిస్టులు శ్రమను గుర్తిస్తూ వారి కుటుంబాల జీవణం కొరకు జీవన భృతిని కల్పించి జర్నలిస్టుగా కొనసాగించే వారికి అండగా ప్రభుత్వాలు నిలవాలని జర్నలిస్టులు కోరుకుంటూ జర్నలిస్టుల కుటుంబాలను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతున్న జర్నలిస్టులు.

## ఫోటో రైట్ అప్ నగదు అందజేస్తున్న పొదుపు సంఘం సభ్యులు

**-పొదుపు సంఘం ఆధ్వర్యంలో భీమా నగదు అందజేత**
**-ఏకశిలా పురుషుల పొదుపు సంఘం ఆధ్వర్యంలో భీమా సొమ్ము అందజేత**



ప్రజా స్వేచ్ఛ- /సంగెం

మండలంలోని కుంటపల్లి గ్రామంలో ఏకశిలా పురుషుల పొదుపు పరస్పర సహాయక సహకార (పరిమిత)సంఘం లోని సభ్యులు ఎర్రబెల్లి నర్సయ్య మృతి చెందగ, అభయ నిధి ఇన్సూరెన్స్ తో పాటు బోనస్, పొదుపు డబ్బులు కలిపి మొత్తం, మృత్యుని భార్య ఎర్రబెల్లి అరుణకు 70.402 రూపాయలను సంఘ కార్యాలయంలో అందజేయడం జరిగిందని,? సంఘం అధ్యక్షుడు కాగితాల జగన్నాథ చారి తెలిపారు.

## గడ్డం మురళి పార్థివ దేహానికి నివాళులు అర్పించిన

**-టి జె యు జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ షానూర్ బాబా**








ప్రజా స్వేచ్ఛ- ఆలేరు ఆర్సీ :

యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం) మండల పరిధిలోని తుక్కాపురం గ్రామానికి చెందిన టి జె యు మండల అధ్యక్షులు గడ్డం నాగరాజు తండ్రి ప్రముఖ చిందు యాక్షగాన కళాకారుడు గడ్డం మురళి సోమవారం రోజు మృతి చెందారు. విషయం తెలుసుకున్న తెలంగాణ జర్నలిస్టుల యూనియన్ జిల్లా అధ్యక్షులు మహమ్మద్ షానూర్ బాబా వారి స్వగృహానికి వెళ్లి టిజెయు మండల టీం,జిల్లా టీం తో కలిసి పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. వారి ఆత్మకి శాంతి చేకూరాలని భగవంతున్ని ప్రార్థించారు . ఈ సందర్భంగా షానూర్ బాబా మాట్లాడుతూ గడ్డం నాగరాజు కుటుంబ సభ్యులను పరామర్శించి వారి కుటుంబానికీ టిజెయు అండగా ఉంటుందని తెలిపారు. అనంతరం అంత్యక్రియల కార్యక్రమంలో పాల్గొన్నారు . ఈ కార్యక్రమంలో టి జె యు మండల గౌరవ అధ్యక్షులు నోముల రవీందర్ రెడ్డి ,సామ నరేందర్ రెడ్డి తదితరులు ఉన్నారు .

## వరదల్లో చిక్కుకున్న బాధితుల ను కాపాడేందుకు అగ్రికల్చర్ డ్రోన్ లను ఉపయోగించండి





ప్రజా స్వేచ్ఛ- /భద్రాద్రి ప్రతినిధి /

గోదావరి వరదలు వల్ల ప్రజలకు ఇబ్బంది పడకుండా అన్ని ఏర్పాట్లుతో సిద్ధంగా ఉండాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్ని శాఖల అధికారులను ఆదేశించారు.మంగళవారం ఐడిఓసి కార్యాలయంలో గోదావరి వరదలపై ముందస్తు సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరదల్లో చిక్కుకున్న వారిని రక్షించేందుకు ఈసారి ప్రయోగాత్మకంగా అగ్రికల్చర్ డ్రోన్లను ఉపయోగించి, చిక్కుకున్న వారికి రక్షించేందుకు వీలుగా డ్రోన్ ద్వారా తాడును బాధితులకు చేరవేయాలని ఆయన తెలిపారు. ఎటువంటి ప్రమాదాలు జరుగకుండా ముందస్తు ఫ్లడ్ మేనేజ్మెంట్ ప్రణాళిక తయారు చేయాలని చెప్పారు. వరద ముంపుకు గురయ్యే గ్రామాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేయాలని చెప్పారు. ముంపుకు గురయ్యే వరకు వేచి ఉండకుండా ముందస్తుగానే ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించే విధంగా సన్నద్ధంగా ఉండాలని చెప్పారు. వరదల నుండి ప్రజలను కాపాడేందుకు గ్రామస్థాయి ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని చెప్పారు. సన్నాహక సమావేశంలో దిశానిర్దేశం చేసిన అంశాల పట్ల అన్ని శాఖల అధికారులు సమగ్ర కార్యాచరణ ప్రణాళికలు సిద్ధం చేయాలని చెప్పారు. వరదల్లో చిక్కుకున్న వ్యక్తులను రక్షించేందుకు లైఫ్ జాకెట్లు, గజ ఈతగాళ్ళు, నాటుపడవలు, బోట్లు సిద్ధంగా ఉంచాలని చెప్పారు. రానున్న నాలుగు నెలల వరకు అనగా అక్టోబర్ మాసం వరకు సరిపోను అన్ని రకాల నిత్యావసర వస్తువులు స్టాకు ఉంచాలని జిల్లా పౌర సరఫరాల అధికారిని ఆదేశించారు. వరద ముంపు చర్యలు పర్యవేక్షణకు సెక్టోరియల్, జోనల్ అధికారులను నియమించనున్నట్లు చెప్పారు. వరద యొక్క సమాచారాన్ని ప్రజలకు చేరవేసేందుకు ముంపు గ్రామాల ప్రజల ఫోన్ నెంబర్లను అందుబాటులో ఉంచుకోవాలని చెప్పారు. విద్యుత్ అంతరాయం లేకుండా పంచాయతీరాజ్, విద్యుత్తు శాఖ అధికారులు ముందస్తుగానే ముంపు గ్రామాల్లో పరిశీలన చేయాలని చెప్పారు. ముంపుకు గురయ్యే అవకాశాలున్న ప్రాంతాల్లో రక్షణ చర్యలు చేపట్టి విద్యుత్తు అంతరాయం లేకుండా చూడాలని చెప్పారు. అత్యవసర సేవలకు హెలికాప్టర్ సేవలు వినియోగించుకోవడానికి అనుగుణంగా హెలిప్యాడ్లు ఏర్పాటు చేయాలని రహదారులు భవనాల శాఖ అధికారులకు సూచించారు. అత్యవసర సేవలు కొరకు మొబైల్ సెట్లు వినియోగించేందుకు సెట్లు అందుబాటులో ఉ ంచాలని చెప్పారు. గోదావరికి పై నుండి వచ్చే వరద సమాచారం ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ ప్రజలను అప్రమత్తం చేస్తుండాలని చెప్పారు. ముంపు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలింపు విషయంలో ప్రాధాన్యతలను తెలియచేయడంతో పాటు ఇబ్బందులు రాకుండా ముందస్తుగానే ఆయా గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించి అవగాహన కల్పించాలని చెప్పారు. పునరావాస కేంద్రాల్లో ఆహారాన్ని తయారు చేసేందుకు వంట చేసే సిబ్బందిని సిద్ధంగా ఉ ంచాలని చెప్పారు. భద్రాచలం సబ్ కలెక్టర్ కార్యాలయంలో 24 గంటలు పనిచేయు చేయు విధంగా ఫ్లడ్ కంట్రోల్ రూము ఏర్పాటుతో పాటు మండల, జిల్లాస్థాయిలో కంట్రోల్ రూములు ఏర్పాటు చేయాలని చెప్పారు. వరదల సమయంలో గర్భిణి మహిళలు ఇబ్బందులు. పడకుండా ముందస్తు జాబితాను సిద్ధం చేసి సమీపంలోని ఆసుపత్రుల్లో చేర్పించు విధంగా చర్యలు తీసుకోవాలని, ప్రతి ప్రాథమిక ఆరోగ్య సంరక్షణ కేంద్రంలో ఈడీ క్యాలెండర్ తప్పనిసరిగా ఉండాలని, తనిఖీలో భాగంగా ఏదైనా ప్రాథమిక ఆరోగ్య సంరక్షణ కేంద్రంలో ఈడి క్యాలెండర్ అందుబాటులో లేనియెడల షోకాజ్ నోటీస్ జారీ చేయబడునని వైద్య శాఖ అధికారులకు సూచించారు.108 అంబులెన్సులు అందుబాటులో ఉంచాలని,సిబ్బందికి ప్రమాదం జరిగినప్పుడు చేపట్టాల్సిన చర్యలు, ప్రాథమిక వైద్యం పై శిక్షణ నిర్వహించాలని వైద్యశాఖ అధికారులను ఆదేశించారు.వరదల సమయంలో వాగులు, వంకలు పొంగి పొర్లుతుంటాయని ప్రజలు దాటే ప్రయత్నం చేయకుండా బారికేడింగ్ చేయాలని చెప్పారు. వాగులు దాటించడం వల్ల ప్రజలతో పాటు పశువులు కూడా ప్రమాదానికి గురయ్యే అవకాశాలున్నాయని, కాబట్టి ముందస్తుగానే సమాచారం ప్రజలకు చేరవేసి రక్షణ చర్యలు పాటించు విధంగా చర్యలు తీసుకోవాలని చెప్పారు. వరదల సమయంలో అత్యవసర వైద్యసేవలకు అంతరాయం లేకుండా మందులను సిద్ధంగా ఉంచాలని చెప్పారు. పాము, తేలు కాటు వంటి విష జంతువులకు సంబంధించిన వ్యాక్సిన్లు అందుబాటులో ఉంచాలని, వ్యాక్సిన్ అందక ఎటువంటి ప్రాణ నష్టం జరిగినా సంబంధిత అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని వైద్యాధికారులకు తెలిపారు . సింగరేణి, కేటిపిఎస్, ఐటిసి, నవభారత్ తదితర సంస్థల రెస్క్యూ టీముల సేవలు వినియోగించుకునేందుకు జాబితా అందుబాటులో ఉంచాలని చెప్పారు. వర్షాకాలంలో పశువులు వ్యాధులకు గురికాకుండా టీకాలు వేయు కార్యక్రమాలను చేపట్టాలని పశుసంర్థక అధికారులను ఆదేశించారు. గుత్తికోయ ఆవాసాల్లో పర్యటించి ఆరోగ్య పరిరక్షణ చర్యలు చేపట్టాలని చెప్పారు. లయింగ్ ఏరియాల్లో నీటి నిల్వలు లేకుండా డ్రైయిన్లు పరిశు భ్ర పరచడం, డ్రైయిన్ల నిర్మాణాలను యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలని చెప్పారు. విస్తా కాంప్లెక్సు, అశోక్ నగర్ నీటి నిల్వలు లేకుండా ఎత్తిపోసేందుకు మోటార్లును అందుబాటులో ఉంచాలని ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. వరదనీరు నిల్వ లేకుండా వెళ్లేందుకు డ్రైయిన్లను పరిశుభ్రం చేయాలని చెప్పారు. ముంపు ప్రాంతాల్లో పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహణకు అదనపు సిబ్బందిని ఏర్పాటు చేసుకోవాలని బ్లీచింగ్, సోడియం హైపో క్లోరైడ్ ద్రావణాన్ని స్ప్రే చేయించాలని చెప్పారు. మంచినీరు సఫరాకు ఇబ్బంది రాకుండా చూడాలని నీటి వనరులు ముంపుకు గురైతే మంచినీటి సరఫరాకు ఇబ్బంది రాకుండా ప్రత్యాన్నయ చర్యలు చేపట్టాలని పంచాయతీ అధికారులను ఆదేశించారు.ప్రతి గ్రామంలో మంచినీటి ట్యాంకులను ఈనెల 21 నాటికి పంచాయతీ సెక్రెటరీ ఆధ్వర్యంలో శు భ్రపరచాలని, దానిని ఎంపీడీవో ధ్రువీకరించాలని పంచాయతీ అధికారులను ఆదేశించారు. విధి నిర్వహణలో అలసత్వం వలన ఏ ఒక్క ప్రాణ నష్టం జరిగినా సంబంధిత అధికారుల పైన కఠిన చర్యలు ఉంటాయని అధికారులను కలెక్టర్ హెచ్చరించారు ఈ సమావేశంలో భద్రాచలం ఏఎస్పీ పంకజ్ పరితోష్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, భద్రాచలం ఆర్డీవో దామోదర్ రావు, అన్ని శాఖల అధికారులు మరియుతదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలను పరామర్శించిన మాజీమంత్రి

ప్రజా స్వేచ్ఛ-వనపర్తి

శ్రీనివాసపురం బి.ఆర్.ఎస్ కార్యకర్త జక్కుల.మన్యం యాదవ్ మరియు



మర్రికుంట 9 వార్డులో చీర్ల బుచ్చన్న అనారోగ్యంతో మంగళవారం మరణించారు. విషయం తెలుసుకున్న మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి బాధిత కుటుంబాలను పరామర్శించి వారికి నివాళులు అర్పించారు. మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి వెంట మాణిక్యం, దేవర్ల.నరసింహ,మాధవ్ రెడ్డి,మహేశ్వర్ రెడ్డి,నరేష్,సంపత్ కుమార్ రెడ్డి,చిట్యాల.రాము,బాబు నాయక్,మురళీ సాగర్,వీరసాగర్,తిరుపతయ్య సాగర్,తోట.శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేటు పాఠశాలల బస్సు డ్రైవర్లకు అవగాహన

**-పాల్గొన్న వనపర్తి జిల్లా రవాణా శాఖ అధికారి మానస**

ప్రజా స్వేచ్ఛ--వనపర్తి

వనపర్తి జిల్లా కేంద్రంలోని జిల్లా రవాణా శాఖ కార్యాలయంలో మంగళవారం



వనపర్తి జిల్లాలోని ప్రైవేటు పాఠశాలల బస్సు డ్రైవర్లకు, యాజమాన్యానికి జిల్లా రవాణా శాఖ అధికారి మానస ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా రవాణా శాఖ అధికారి మాట్లాడుతూ ప్రైవేటు పాఠశాలల యాజమాన్యం, బస్సు డ్రైవర్లు నిబంధనలు పాటించాలని, పాఠశాలల విద్యార్థుల భవిష్యత్తు, ప్రాణాలు ముఖ్యమని అన్నారు. నిబంధనలు పాటించని బస్సులపై, డ్రైవర్ల పై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ట్రెస్మా అధ్యక్ష, ఉపాధ్యక్షులు, పాఠశాల యాజమాన్యం, డ్రైవర్లు పాల్గొన్నారు.

## బస్సు సర్వీసులను పునరుద్ధరించాలని కోరుతూ ఎమ్మెల్యేకి వినతిపత్రం

ప్రజా స్వేచ్ఛ-కుత్బుల్లాపూర్



కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే కార్యాలయం వద్ద 131 - కుత్బుల్లాపూర్ డివిజన్ పద్మా నగర్ ఫేస్ 2 సంక్షేమ సంఘం అధ్యక్షులు డి. శ్రీనివాస్ ఆధ్వర్యంలో కాలనీకి చెందిన పలువురు కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ.వివేకానందని కలిసి పద్మా నగర్ ఫేస్ 2 రింగ్ రోడ్డు నుంచి నగరంలోని సికింద్రాబాద్, అఫ్జల్ గంజ్, కోఠీ ప్రాంతాలకు బస్సు సౌకర్యాన్ని పునరుద్ధరించాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. దీనిపై సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే కేపీ.వివేకానంద ఫోన్ ద్వారా అధికారులతో మాట్లాడుతూ పద్మా నగర్ ఫేస్ 2 రింగ్ రోడ్ నుంచి నిత్యం వేలాదిమంది కళాశాల విద్యార్థులు, ప్రయాణికులు బస్సులో ప్రయాణించేవారు అని కరోనా సమయంలో ఇక్కడ నుండి నడిచే బస్సులను నిలిపివేశారని, బస్సులను వెంటనే పునరుద్ధరించాలని అధికారులను ఆదేశించారు.

# అధికారుల పనితీరుపై ఆగ్రహం వ్యక్తం చేసిన స్థానిక కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి





ఎల్బీనగర్ -ప్రజా స్వేచ్ఛ
బి ఎన్ రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని శాతవాహన కాలనీ మరియు విజయపురి కాలనీ ఫేస్ 1 సాయిబాబా గుడి వద్ద చాలా రోజుల క్రితం డ్రైనేజ్ పైప్లైన్ వేయడం జరిగింది కానీ రోడ్డు మరమ్మతులు చెయ్యలేదని దానివల్ల కాలనీ వాసులకు ఇబ్బందులు కలుగుతున్నాయని బి.యన్ రెడ్డి నగర్ డివిజన్ జిహెచ్ఎంసి కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి కి కాలనీవాసులు సమాచారం ఇవ్వడంతో. స్పందించిన కార్పొరేటర్ వెంటనే సంబంధిత జిహెచ్ఎం S.E అశోక్ రెడ్డి , వాటర్ వర్క్స్ జనరల్ మేనేజర్ శ్రీనివాస్ రెడ్డి , GHMC E.E రమేష్ బాబు, DGM రాజగోపాల్ , A.E నరేందర్ తేజ , వాటర్ వర్క్స్ మేనేజర్ సిరివెన్నెల గార్లతో కలిసి అట్టి రోడ్డును మరియు డ్రైనేజ్ పైప్ లైన్ లు పరిశీలించి ప్రజలకు ఇబ్బందులు కలగకుండా వెంటనే రోడ్డు వేయాలని అధికారులకు సూచనలు ఇవ్వడం జరిగింది మరియు కాలనీలో పర్యటించి చెత్త చెదారాలను పరిశుభ్రం చేయాలని సంబంధిత అధికారులకు తెలియజేయడం జరిగింది మరియు సంబంధిత అధికారులు గౌరవ కార్పొరేటర్ ఆదేశాల అనుసారం రోడ్డు మరమ్మతు పనులను ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో శాతవాహన కాలనీ అధ్యక్షులు లక్ష్మీనారాయణ, విజయపూర్ కాలనీ ఫేస్ 1 ప్రధాన కార్యదర్శి సాయిరాం, ఉపాధ్యక్షులు విష్ణువర్ధన్ రావు, సాంబశివరావు పార్టీ BJYM సెక్రటరీ పవన్ రెడ్డి, నాయకులు విజయ్, మరియు GHMC SS హాజీం ఉద్దీన్, జవాన్ రామ్ చందర్, వాటర్ వర్క్స్ ఇన్స్పెక్టర్ రవీందర్, సూపర్వైజర్ జయసింహ మరియు కాలనీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# యాదగిరిగుట్ట గిరిప్రదక్షిణ చేయడం నా జన్మ ధన్యమైంది

**-ఎమ్మెల్యే విప్ బీర్ల ఐలయ్య**



యాదగిరిగుట్ట -ప్రజా స్వేచ్ఛ
యాదాద్రి భువనగిరి జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రం యాదాద్రి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి యాదగిరిగుట్టలో ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, స్వాతి నక్షత్రం సందర్భంగా సుమారు 10 వేల మందితో సామూహిక గిరిప్రదక్షిణలో పాల్గొన్నారు. ఈ గిరిప్రదక్షిణలో తెలంగాణ రాష్ట్ర నలుమూలల నుండి ఆలేరు నియోజకవర్గం నుండి పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు. జై బోలో లక్ష్మీ నరసింహస్వామి అంటూ, భజనలు చేస్తూ, యధా ఋషి వద్ద నమస్కరించి గిరి ప్రదక్షిణ ముందుకు సాగింది. విగ్రహం వద్ద నమస్కరించి ఈ గిరి ప్రదక్షిణ కొనసాగించారు. గిరి ప్రదక్షిణ అనంతరం మెట్ల మార్గంలో కొండపైకి చేరుకుని సర్వదర్శనం క్యూలైన్లో ఆలయంలోకి వెళ్లి స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ అర్చకులు వేద ఆశీర్వచనం అందజేశారు. ఆలయ అధికారులు స్వామివారి లడ్డు ప్రసాదాన్ని అందించారు.

# నాగం పేట గ్రామపంచాయతీ నిధుల దుర్వినియోగంపై DLPO విచారణ

**-నాగంపేట ఎంపీటీసీ మెరుగు నాగభూషణం ఫిర్యాదుతో ఈరోజు గ్రామపంచాయతీలో డీఎల్పీఓ విచారణ**



ప్రజా స్వేచ్ఛ - గంభీరావుపేట
రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం నాగంపేట గ్రామ పంచాయతీ నిధుల దుర్వినియోగం పై D L P O విచారణ! నాగంపేట గ్రామ పంచాయతీ లో నిధుల దుర్వినియోగం పై గ్రామ పెద్దలు మరియు ఎంపీటీసీ మేర్గు నాగభూషణం ఇటీవల కలెక్టర్ గారికి సర్పంచ్ దోమకొండ లక్ష్మి మరియు కార్యదర్శి స్రవంతి పై పిర్యాదు చేయగా ఈ రోజు DLPO నరేష్ గ్రామ పంచాయతీ కార్యాలయం లో గ్రామ పెద్దలు మరియు గ్రామస్తుల సమక్షంలో పిర్యాదు చేసిన అంశంలపై విచారణ జరిపినారు. పాత ట్యాంకర్ కు రంగులు వేసి కొత్త ట్యాంకర్ కొనుగోలు చేసినట్లు బిల్లులు పెట్టి డబ్బులు డ్రా చేశారని, గ్రామం లో మొక్కలు నాటకున్నా, కొత్త మొక్కలు నాటినట్లు రికార్డు చేసి డబ్బులు ఇద్దరు వాడుకున్నారని,అలాగే కంపోస్ట్ ఎరువుల డంపింగ్ యార్డ్ పేరట 96000 రూపాయలు డ్రా చేసి వాడుకున్నారని, ఇవే కాకుండా ఇంకా వివిధ పనులు చేశామని చెప్పి లక్షల రూపాయలు ప్రభుత్వ సొమ్ము వాడుకున్నారని, %ఙూూూ% కు విచారణ లో తెలిపారు. సర్పంచ్ మరియు కార్యదర్శి వద్ద ఇట్టి దుర్వినియోగం చేసిన డబ్బును రికవర్ చేయించాలని, అలాగే కార్యదర్శి శిరీష ని సర్పంచ్ లక్ష్మికి కొమ్ము కాచి ప్రభుత్వనిధులు నొక్కేసినందున తగిన చర్యలు తీసుకుని గ్రామస్తులకు న్యాయం చేయాలని కోరారు.

# ఫోన్ ట్యాపింగ్ కేసులో పురోగతి

ప్రజా స్వేచ్ఛ -హైదరాబాద్,
తెలంగాణ ఫోన్ ట్యాపింగ్ కేసు కీలక మలుపు తిరిగింది. ఈ కేసు దర్యాప్తులో సంచలన ఆధారాలు బయటకొస్తున్నాయి. ఇప్పటికే పలు ఆధారాలు సేకరించిన సిట్ బృందానికి మరో కీలక హార్ట్ డిస్కులు లభించాయి. ఎస్ఐబీకి టెక్నాలజీ అందించిన ఇన్నోవేషన్ ల్యాబ్‌లో హార్డ్ డిస్కులు సీజ్ చేశారు. ఇందులో మూడు సర్వర్లు, ఐదు మినీ డివైసస్‌తో పాటు హార్డ్ డిస్కులను సిట్ స్వాధీనం చేసుకుంది. ఇన్నోవేషన్ ల్యాబ్ చైర్మన్ రవికుమార్ ఇంటితోపాటు కార్యాలయంలో సిట్ సోదాలు నిర్వహించింది. దీంతోపాటు బెంగళూరు, హైదరాబాద్ కార్యాలయాల్లో సైతం సిట్ అధికారులు సోదాలు నిర్వహించారు. ఈ సమయంలో ల్యాబ్ ప్రతినిధులు స్టేట్ మెంట్‌లను కూడా సిట్ రికార్డు చేసినట్లు సమాచారం. ఇందులో భాగంగా రవికుమార్ ఇంట్లో దాచి పెట్టిన హార్డ్ డిస్కులను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో ప్రధాన నిందితుడు ప్రణీత్ రావు.. ఇన్నోవేషన్ ల్యాబ్ సహకారం తీసుకున్న సంగతి తెలిసిందే. అయితే తాజాగా, ఆ సంస్థ చైర్మన్ రవికుమార్ ఇంట్లో లభ్యమైన హార్డ్ డిస్కులు కేసు దర్యాప్తును మలుపు తిప్పుతాయా? అనే ఉత్కంఠ అందిరిలోనూ నెలకొంది. కాగా, ప్రతిపక్ష నేతల ఇళ్లతోపాటు మూడు జిల్లాల్లో ల్యాబ్ మినీ కంట్రోల్ రూమ్ ఏర్పాటులో రవికుమార్ కీలక పాత్ర పోషించినట్లు సిట్ నిర్ధారించుకుంది. అయితే రవికుమార్‌ను విచారిస్తారా? నోటీసులు జారీ చేశారా? అనే విషయంపై క్లారిటీ రావాల్సి ఉంది.

# రోడ్ అక్రమ దారులపై చర్యలు చేపట్టాలని ట్రాఫిక్ అడిషనల్ డీ.సీ.పీ కు వినతపత్రం

**-గడ్డిఅన్నారం డివిజన్ కార్పొరేటర్ బద్దం ప్రేమ్ మహేశ్వర్ రెడ్డి.**



ఎల్బీనగర్ -ప్రజా స్వేచ్ఛ
గడ్డిఅన్నారం డివిజన్ లోని శ్రీ కోదండరాం నగర్ కాలనీ, వివేకానంద నగర్ బస్సు స్టాప్, లలితనగర్ కాలనీ, మధురపురి కాలనీలో పబ్లిక్ రోడ్ల ఆక్రమణల వల్ల ట్రాఫిక్ సమస్యను కాలనీ వాసులు తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారని రాచకొండ ట్రాఫిక్ అడిషనల్ డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ గౌరవనీయులైన శ్రీనివాస్ ని గడ్డిఅన్నారం డివిజన్ కార్పొరేటర్ బద్దం ప్రేమ్ మహేశ్వర్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి వినత పత్రం అందజేయడం జరిగింది.

**ఈ సందర్భంగా కార్పొరేటర్ ప్రేమ్ మాట్లాడుతూ :**

వివేకానంద నగర్ బస్ స్టాప్ వద్ద కార్లు మరియు ట్రక్కులు బస్టాప్ రోడ్లను అక్రమంగా పార్కింగ్ చేస్తూ స్థానిక నివాసితులకు, ప్రయాణికులకు మరియు బస్సులకు అసౌకర్యం కలిగిస్తున్నాయి. కాలనీకి బస్సు ట్రిప్పుల గురించి డివిజనల్ మేనేజర్ బస్ డిపోను మేము సంప్రదించినప్పుడు వారు మమ్మల్ని, పార్కింగ్ చేస్తున్న వాహనాలను తొలగించడం ద్వారా వారు బస్సులను స్వేచ్ఛగా తెప్పియవచ్చని చెప్పారు. ఈ సమస్యను వీళ్లంతా త్వరగా చర్యలు చేపట్టాలని సూచించారు... కోదండరామ్ నగర్ కాలనీ (రెడ్డి బ్రదర్స్ షాప్ లేన్) సమీపంలోని రెసిడెన్షియల్ లేన్‌లోని నివాస భవనం నుండి చీరల దుకాణాలు మరియు మగ్గం దుకాణాలు నడుపుతున్న దుకాణదారులు కార్పొరేషన్ రోడ్లను అక్రమంగా తమ వినియోగదారుల వాహనాలను పార్క్ చేయడం మరియు రోడ్లను ఉక్కిరిబిక్కిరి చేయడం ద్వారా అసౌకర్యానికి గురిచేస్తున్నారు. ఆ మార్గం నుండి ప్రయాణికులను మరియు నడిచేవారిని దాటండి కష్టమని వివరించారు... మధురపురి కాలనీ మరియు లలితానగర్ కాలనీలో వీధి వ్యాపారులందరూ కాలనీలకు మెయిన్ రోడ్ వద్ద ఉన్న కోణార్క్ థియేటర్ ఎంట్రీ రోడ్డులో ఉన్న స్థలాన్ని శాశ్వతంగా ఆక్రమించారని వివరించారు. కనీసం కాలనీలోకి అంబులెన్స్ కూడా సమయానికి వెళ్లలేని పరిస్థితి అని వివరించారు.. పైన పేర్కొన్న అత్యంత సున్నితమైన పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని, దయచేసి అక్రమ పార్కింగ్‌లు, రహదారి అక్రమ దారులపై తక్షణ చర్యను ప్రారంభించాలని ADDL.DCP ట్రాఫిక్ మరియు ఇతర సంబంధిత GHMC అధికారులను కోరారు..

# సామాజిక సేవలో టేక్మాల్ ప్రెస్ క్లబ్

**- ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ**



టేక్మాల్- ప్రజా స్వేచ్ఛ
ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వానికి, ప్రజలకు వారధిగా పనిచేసే పాత్రికేయులు సామాజిక సేవాకార్యక్రమాలను చేయడం అభినందనీయమని పలువురు కొనియాడారు. టేక్మాల్ మండల పరిధిలోని బొడ్మట్ పల్లి, పోగుల వెంకటాపూర్ ప్రాథమిక పాఠశాలల విద్యార్థులకు టేక్మాల్ ప్రెస్ క్లబ్ (టీయూడబ్ల్యూజే ఐజేయూ) ఆధ్వర్యంలో మంగళవారం నోట్ బుక్స్, పెన్నులు, పెన్సిళ్లను పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయా పాఠశాలల్లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ చదువులో రాణించేందుకు గ్రామీణ ప్రాంత విద్యార్థులను ప్రోత్సహించడానికి ఈ చక్కని కార్యక్రమం తోడ్పడుతుందన్నారు. సమాజ హితం కోసం ప్రజా సమస్యలపై నిరంతరం కలంతో, గళం ప్రశ్నించే పాత్రికేయులు భావితరాల ఉజ్వల భవిష్యత్తు కోసం ప్రాథమిక స్థాయిలోని విద్యార్థుల శ్రేయస్సు కోసం ఆలోచించడం, ఆచరించడం గర్వించదగ్గ విషయమన్నారు. గ్రామీణ ప్రాంతాల నుంచి ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకుని ఉన్నత స్థాయికి ఎదిగిన వారు ఎందరో ఉన్నారని తెలిపారు. అలాంటి గ్రామీణ ప్రాంత విద్యార్థులకు సహకారాన్ని అందించడం సంతోషకరమైన విషయమన్నారు. ఈ కార్యక్రమంలో టేక్మాల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు బోయిని యాదయ్య, గౌవర అధ్యక్షులు ఉప్పు ఆనంద్ కుమార్, ప్రధానకార్యదర్శి క్రిష్ణ, సీనియర్ పాత్రికేయులు బాగయ్య, సభ్యులు వినయ్,పవన్, శంకర్, వెంకట్, రాజు నాయక్, , సుధాకర్, లింగం, రాజు, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు సాజిత్ పాషా, క్రిష్ణ, పీఆర్టీయూ మండల అధ్యక్షులు అమిరోద్దీన్, ఉపాధ్యాయులు రమేష్, పరశురాం, కల్యాణి తదితరులు ఉన్నారు.

# ప్రభుత్వ స్థలాన్ని పరిరక్షించాలి



కుత్బుల్లాపూర్- ప్రజా స్వేచ్ఛ
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం జగద్గిరిగుట్టలో బాలక్రిష్ణ అనే వ్యక్తి సర్వే నెం .348/1 గల పరికి చెరువు మరియు మిగితా స్థలాలను కబ్జాచేసుకొని సుమరు 5 వందల కోట్లు ప్రభుత్వ స్థలాన్ని పేదప్రజలకు ఎలాంటి అనుమతి లేకుండా విక్రహించి సొమ్ము చేసుకుంటున్నాడు అని ఇట్టి విషయమై తెలంగాణ రెవెన్యూ %డ% హౌసింగ్ మరియు ఇన్ఫర్మేషన్ %డ% పబ్లిక్ రిలేషన్స్ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ప్రెసిడెంట్ గణేష్, %ఎశీ% -ఆర్డినేటర్ నరేందర్ రెడ్డి, జనరల్ సెక్రటరీ రవీందర్, కోశాధి కారి రామకృష్ణ, వైస్ ప్రెసిడెంట్ శ్రీవాస్ చారీ మరియు సీనియర్ కాంగ్రెస్ నాయకులు బుచ్చి రెడ్డి, వేణు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ క్రీడా పాఠశాలల్లో ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం

-తెలంగాణ ప్రభుత్వ క్రీడలు,యువజన, పర్యటకాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి శైలజ రామయ్యర్
-పోస్టర్ ను ఆవిష్కరించిన ప్రిన్సిపల్ సెక్రెటరీ

హైదరాబాద్-ప్రజా స్వేచ్ఛ
తెలంగాణ ప్రభుత్వం మరియు తెలంగాణ క్రీడా ప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్రీడా పాఠశాలల్లో 2024 -25 విద్యా సంవత్సరానికి క్రీడల్లో ఆసక్తి ఉన్న ఔత్సాహిక విద్యార్థిని విద్యార్థుల నుండి నాలుగోవ తరగతి లో దరఖాస్తులు కోరడమైనదని తెలంగాణ ప్రభుత్వ క్రీడలు, యువజన, పర్యటకాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి శైలజ రామయ్యర్ చెప్పారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో ఉన్న హకీంపేట స్పోర్ట్స్ స్కూల్, కరీంనగర్ ఆదిలాబాద్ జిల్లా కేంద్రాల్లో ఉన్న ప్రాంతీయ ప్రభుత్వ క్రీడా పాఠశాలలకు మూడు అంచెల్లో జరిగే ఎంపిక ప్రక్రియ ఈనెల 21వ తేదీ నుండి ప్రారంభమవుతుంది. కాగా ఈ మేరకు రూపొందించబడిన వాల్ పోస్టర్ ను మంగళవారం తెలంగాణ ప్రభుత్వ క్రీడలు, యువజన, పర్యటకాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి శైలజ రామయ్యర్ ఆవిష్కరించారు. తెలంగాణ ప్రభుత్వం భావి క్రీడాకారులను ఒలంపిక్ స్థాయిలో తీర్చిదిద్దాలన్న సదుద్దేశంతో నిర్వహిస్తున్న ఈ అవకాశాన్ని



సద్వినియోగం చేసుకోవాలని, ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజ రామయ్యర్ కోరారు. సచివాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో శైలజ రామయ్యర్ తో పాటు స్పోర్ట్స్ అథారిటీ వీసి అండ్ ఎండి డాక్టర్ కే లక్ష్మి, డిప్యూటీ డైరెక్టర్లు చంద్రారెడ్డి, రవీందర్, స్పోర్ట్స్ స్కూల్ ఓ ఎస్ డి సుధాకర్ రావులు పాల్గొన్నారు.

**-సెలక్షన్ల ప్రక్రియ లో మూడు అంచెల్లో జరిగే సెలక్షన్ల వివరాలు**

మండల స్థాయి సెలక్షన్లు 21వ జూన్ నుంచి 25వ జూన్ వరకు ఆయా మండలాల్లో మండల విద్యాభివృద్ధి అధికారి (ఎంఈఓ) ల పర్యవేక్షణలో నిర్వహింపబడును. జిల్లా స్థాయి సెలక్షన్లు 27వ జూన్ నుంచి 30వ జూన్ వరకు జిల్లా యువజన క్రీడాభివృద్ధి శాఖ అధికారి (డివైఎస్ఓ) ఆధ్వర్యంలో ఆయా జిల్లా కేంద్రాల్లో నిర్వహించబడును. రాష్ట్రస్థాయి సెలక్షన్లు 8 జూలై నుండి 12 జులై వరకు హకీంపేట స్పోర్ట్స్ స్కూల్ లో స్పోర్ట్స్ స్కూల్ ఓ ఎస్ డి, స్పోర్ట్స్ అథారిటీ అధికారుల పర్యవేక్షణలో నిర్వహింపబడును. ఖాళీల వివరాలు హకీంపేట్, అదిలాబాద్, కరీంనగర్ స్పోర్ట్స్ స్కూల్ లలో నాలుగవ తరగతి లో 20 మంది బాలురు 20 మంది బాలికల చొప్పున అడ్మిషన్లు అవకాశం కలదు.

**అర్హతలు..**

ఇందులో పాల్గొనే విద్యార్థులు కచ్చితంగా మూడో తరగతి లో ఉత్తీర్ణులై ఉండాలి.పుట్టిన తేదీ 1-9-2015 నుండి 31- 8 -2016 లోపు జన్మించి ఉండాలి. తప్పనిసరిగా బర్త్ సర్టిఫికెట్లు,
ఆధార్ కార్డులు 5 పాస్ పోర్ట్ సైజు ఫోటోలు సెలక్షన్ సమయంలో అందజేయాలి. మిగతా పూర్తి వివరాలకు సంబంధిత ఎంఈఓ లను జిల్లా కేంద్రంలో డివైఎస్ఓ లను సంప్రదించాల్సి ఉంటుందని శైలజా రామయ్యర్ ఒక ప్రకటనలో తెలిపారు.

# గామ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిత్యావసర సరుకుల పంపిణీ

-ఎంపీపీ వేనేపల్లి అరుణ నరసింహ రావు



నాగర్ కర్నూల్-ప్రజా స్వేచ్ఛ
బల్మూర్ మండలం కొండానాగుల గ్రామం లో గామ ఫౌండేషన్ చారిటబుల్ ట్రస్ట్ బల్మూరు మండలం కో ఆర్డినేటర్ రేవల్లి అంజి ఆధ్వర్యంలో నిత్యవసర సరుకుల పంపిణీ కార్యక్రమనికి ముఖ్య అతిథి గా బల్మూర్ మండలం ఎంపీపీ వేనేపల్లి అరుణ నరసింహ రావు పాల్గొని ఇలాంటి సేవ కార్యక్రమలు మరెన్నో చెప్పటాలి. తెల్ల రేషన్ కార్డు కలిగిన ప్రతి ఒక్క కుటుంబం ఈ సంస్థలో సభ్యత్వం పొంది ఈ సంస్థ ద్వారా వచ్చే లబ్ధి ప్రతి ఒక్కరు పొందాలని తెలియజేశారు. ఎంపీపీ చేతుల మీదగా ముప్పై కుటుంబాలకి నిత్య అవసర సరుకులు అందించారు. ఈ యొక్క కార్యక్రమం లో గామా ఫౌండేషన్ చారిటబుల్ ట్రస్ట్ జిల్లా కో ఆర్డినేటర్ శ్రీనివాస్, చింత మషన్న, చింత సాయి, తవిటి అశోక్, జాముల కొండల్, యాదగిరి, శ్రీనివాస్, నగేష్, మందుల సైదులు, విజయ్, సహదేవుడు, పంచాయతీ కార్యదర్శి చందు, గామా ఫౌండేషన్ చారిటబుల్ ట్రస్ట్ మండల కో ఆర్డినేటర్ లు రేవలి అంజి, జీ.శ్రీనివాస్, సాయిబాబు, అశోక్, నగేష్, మహిళలు, యువకులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న మర్యాదపూర్వకంగా కలిసిన కార్వాన్ డివిజన్ అధ్యక్షుడు జగన్ గౌడ్



హైదరాబాద్ -ప్రజా స్వేచ్ఛ
నల్గొండ-వరంగల్-ఖమ్మం శాసన మండలి పట్టభద్రుల నియోజకవర్గం నుండి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా విజయం సాధించిన తీన్మార్ మల్లన్న ని మర్యాదపూర్వకంగా కలిసిన కార్వాన్ డివిజన్ ప్రసిడెంట్ జగన్ గౌడ్,యూత్ కాంగ్రెస్ నాయకులు కొండ రాఘవేంద్ర. సాయి నాథ్ గౌడ్.తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదకరంగా మారిన చెట్ల కోమలను కట్ చేయించిన కార్పొరేటర్ కళ్లెం నవ జీవన్ రెడ్డి



ఎల్బీనగర్ -ప్రజా స్వేచ్ఛ
హయత్ నగర్ డివిజన్ లోని కామల నగర్ లో చెట్ల కమ్మలు పెద్దదిగా పెరిగి ఈదురు గాలులతో వర్షాలు పడినప్పుడు కరెంటు తీగేలకు ఆనుకొని ప్రమాదకర పరిస్థితులు ఏర్పడే ఆస్కారం ఉందని కాలనీ వాసులు తెలపడంతో స్థానిక డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవ జీవన్ రెడ్డి స్వయంగా దగ్గరుండి మరి NDRF సిబ్బందితో పెద్దదిగా ఉన్న చెట్ల కోమలను కట్ చేయించడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో కాలనీ వాసులు మరియు బీజేపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అప్పుల బాధతో వ్యక్తి ఆత్మహత్య

ప్రజా స్వేచ్ఛ
- హుస్నాబాద్ రూరల్



అప్పుల బాధ తాళలేక వ్యక్తి చెట్టుకు ఉరేసుకొని మృతి చెందిన సంఘటన హుస్నాబాద్ పట్టణ శివారులో మంగళవారం చోటుచేస్తుంది .స్థానికులు తెలిపిన ప్రకారం పట్టణం లోని బుడగ జంగాల కాలనీకి చెందిన చెన్నూరు సమ్మయ్య (40) ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. సోమవారం రాత్రి ఇంటి వద్ద అప్పులు ఎలా తీర్చాలని భార్య భర్తల మధ్య వాగ్వివాదం జరిగింది .

# మధ్యాహ్న భోజన ఏజెన్సీ నిర్వహణలో కులవిక్షత తగదు

-ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు బంగారయ్య

నాగర్ కర్నూల్ -ప్రజా స్వేచ్ఛ
ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు అందించి మధ్యాహ్న భోజన పథకానికి సంబంధించిన ఏజెన్సీ నిర్వహణలో కుల విపక్షత కనబరచడం తగదని ఎంఆర్పిఎస్ సీనియర్ నాయకులు బంగారయ్య అన్నారు. మంగళవారం అంబటిపల్లి ప్రాథమిక పాఠశాల ముందుగల అంబేద్కర్ విగ్రహం వద్ద ఆయన మాట్లాడుతూ పేద విద్యార్థులకు నేరుగా ప్రయోజనం చేకూర్చే మధ్యాహ్న భోజన పథకంలో కొన్నిచోట్ల కుల వివక్షత చూపుతున్నారని ఆరోపించారు. అంటరానితనం నేరమని ప్రభుత్వం చెబుతున్న ఆచరణలో మాత్రం విఫలమవుతున్నదని గ్రామీణ ప్రాంతాల్లో ఇంకా ఎస్సీ సామాజిక వర్గం మీద వివక్షత కొనసాగుడం దానికి కొన్ని వర్గాల వారు



అండగా నిలబడడం బాధాకరమని అన్నారు. కుల వివక్షతను రూపుమాపడం అందరి బాధ్యత అని అన్నారు. అంబటిపల్లి ప్రాథమిక పాఠశాలలో మధ్యాహ్న భోజన ఏజెన్సీ లో భాగంగా వంట వండడానికి ముందుకు వచ్చిన వారికి కేటాయించకుండా గత పదేళ్ల నుండి దాటవేత ధోరణి అవలంబిస్తున్నారని విమర్శించారు. ఇప్పటికైనా అంబటిపల్లి ప్రాథమిక పాఠశాలలో మధ్యాహ్న భోజన నిర్వహణలో ఎస్సీలకు అవకాశం కల్పించాలని కోరారు. పాఠశాలల్లో వెనుకబడిన వర్గాలకు చెందిన పిల్లల నమోదు, హాజరు శాతాన్ని పెంచడానికి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మధ్యాహ్న భోజన పథకం ఏజెన్సీ నిర్వహణలో నిమ్న కులాలకు ప్రాధాన్యత కల్పించాలని ప్రభుత్వానికి మహిళా సంఘాల నేతలు అపరంజమ్మ, చంద్రకళ, ఈశ్వరమ్మ, లక్ష్మి దేవమ్మ, శివమ్మ, చెన్నమ్మ, నర్సమ్మ, ఎం ఆర్ పి ఎస్ నాయకులు వెంకటయ్య, కృష్ణయ్య, బారయ్య, ముత్యాలు మొదలైన వారు డిమాండ్ చేశారు.

# ప్రజల భద్రత,రక్షణనే లక్ష్యం.!

-జగిత్యాల జిల్లా నూతన ఎస్పీ అశోక్ కుమార్
-జిల్లా ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన అశోక్ కుమార్

జగిత్యాల ప్రతినిధి,ప్రజా స్వేచ్ఛ
జిల్లా పరిధిలోని ప్రజలకు పోలీసులు నిరంతరం అందుబాటులో ఉంటూ చట్ట పరిధిలో ప్రజల సమస్యలను పరిష్కారం చేస్తూ ప్రజల భద్రత, రక్షణే ప్రధాన లక్ష్యమని జిల్లా నూతన ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన అశోక్ కుమార్ అన్నారు . రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు జిల్లా ఎస్పీగా గానియమించబడిన అశోక్ కుమార్ మంగళవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో పూర్వపు ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ నుండి బాధ్యతలు స్వీకరించారు ఈ సందర్భంగా జిల్లా పోలీస్ అధికారులు ఎస్పీని మర్యాదపూర్వకంగా కలుసుకోని



పుష్పగుచ్చాలు ఇచ్చి అభినందనలు తెలిపారు అనంతరం ఎస్పీ మాట్లాడుతూ జిల్లా పరిధిలోని సామాన్యున్ని దృష్టిలో పెట్టికోని వారికి భరోసా కలిగించే విధంగా పోలీసింగ్ వుంటుందని, శాంతి భద్రతల విషయంలోను కఠినంగా వుంటామని, ఎవరైన శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే సహించేది లేదని, కఠిన చర్యలు తప్పవని, శాంతి భద్రతలకు విఘాతం కలిగించే విధంగా, విద్వేషాలను రెచ్చగోట్టేవారి పట్ల కఠినంగా వ్యవహరిస్తామని చెప్పారు.

# పదో తరగతి టాపర్స్‌కు సన్మానం

ప్రజా స్వేచ్ఛ :ఊరుకొండ
క్లాస్ మేట్ క్లబ్ కల్వకుర్తి వారి ఆధ్వర్యంలో ఉరుకుంద మండల కేంద్రంలోని మండల పరిషత్ ఉన్నత పాఠశాలలో ఈ సంవత్సరం పదవ తర గతిలో టాపర్స్‌గా నిలిచిన విద్యార్థులకు మంగ ళవారం రూ. 1,116/- నగదు బహుమతితో పాటు ప్రశంసాపత్రం, మెడల్, శాలువాతో సన్మానించారు.



వారిలో డివిజన్ టాపర్ గా వచ్చిన సభా యాస్మిన్ 9.5 జీపీఏ మాదారం ఉన్నత పాఠశాల, ఉరు కొండపెట్ నుంచి నేహా తబసుము 9.3 జీపీఏ, ఊరు కొండ నుంచి మనీషా 8.8 జీపీఏ సాధించిన విద్యార్థులున్నారు.

Printed, published and Owned by Tarigoppula Mahender, Printers Karshak Art Printers,Hyderabad
and Published by office 2-6-376, Jaipuri Colony, Nagole Village, Uppal Mandal, District Ranga Reddy,Post GSI, 500068-Telangana
RNI No. APTEL/2012/46853. E Mail. ID: prajaswecha@gmail.com, Web Site, www.prajaswecha.com cell 9381910611,7989289492